జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | సోమవారం 17 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ప్రపంచంలోకెల్లా భారతీయ కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది



- ప్రస్తుతం ప్రపంచంలోనే నాల్గోవ లార్జెస్ట్ ఎకానమీగా భారతదేశం ఎదిగింది
- 2047 కల్లా ప్రపంచంలో ఆర్థికంగా అత్యంత ప్రభావవంతమైన దేశంగా భారతదేశం మారుతోంది
- 2014లో 11వ స్థానంలో ఉన్న భారతదేశం క్రమంగా అభివృద్ధి చెందింది
- వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడంలో న్యాయవ్యవస్థ అత్యంత కీలక బాధ్యత వహిస్తోంది
- చాయ్‌వాలా ప్రధాని అయ్యారంటే అది రాజ్యాంగం వల్లే

**అమరావతి**

భారత రాజ్యాంగం అందించే స్ఫూర్తి చాలా గొప్పదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అద్భుతమైన రాజ్యాంగాన్ని బీఆర్ అంబేద్కర్ మనకు రూపొందించి ఇచ్చారని ఉద్ఘాటించారు. ఓ ఛాయ్ వాలాగా ఉన్న నరేంద్రమోదీ ... దేశానికి అత్యుత్తమ ప్రధాని కాగలిగారు అంటే అది మన రాజ్యాంగం గొప్పదనమని అభివర్ణించారు. ఆదివారం గుంటూరు జిల్లాలో జరిగిన భారత రాజ్యాంగ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. రాబోయే రోజుల్లో ప్రపంచానికి భారతదేశం అన్నిరంగాల్లో నిపుణులను అందిస్తుందని వివరించారు. 2014లో 11వ స్థానంలో ఉన్న భారతదేశం క్రమంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే నాల్గోవ లార్జెస్ట్ ఎకానమీగా భారతదేశం ఎదిగిందని నొక్కిచెప్పారు. 2047 కల్లా ప్రపంచంలో ఆర్థికంగా అత్యంత ప్రభావవంతమైన దేశంగా భారతదేశం మారుతోందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడంలో న్యాయవ్యవస్థ అత్యంత కీలక బాధ్యత వహిస్తోందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. తొలుత ప్రింట్ మీడియా ... ఆ తర్వాత ఎలక్ట్రానిక్ మీడియా.. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ వారి అభిప్రాయాలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. సొషల్ మీడియా ద్వారా కొంతమంది వ్యక్తి హననానికి పాల్పడటం దురదృష్టకరమని తెలిపారు. ప్రపంచంలోకెల్లా భారతీయ కుటుంబ వ్యవస్థ చాలా గొప్పదని ఉద్ఘాటించారు. హెల్తీ హ్యాపీ సొసైటీ స్థాపనే రాజ్యాంగం లక్ష్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## నవంబర్ 19న బిహార్‌లో కొత్త ప్రభుత్వం

- సీఎం నితీశ్ రాజీనామా అరోజే..!
- నవంబర్ 19న లేదా నవంబర్ 20 కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుదీరనుంది.
- ప్రధాని నరేంద్ర మోడీ షెడ్యూల్‌ను బట్టి ఈ రెండు తేదీల్లోనే ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉండనుందని సమాచారం.
- ఎన్నికల్లో విజయదుంధుభి మోగించిన నితీశ్ కుమార్ నవంబర్ 17న సోమవారం క్యాబినెట్‌తో సమావేశం కానున్నారు




## ప్రపంచ బ్యాంకు నిధులు ఎక్కడ?

- బీహార్ ఎన్నికల్లో రూ.14,000 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులు వినియోగించారు..
- ప్రశాంత్ కిషోర్ పార్టీ ఆరోపణ
- ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.25 కోట్ల మహిళలకు రూ.10,000 చొప్పున నగదు బదిలీ చేయడానికి ఈ నిధులు దారి మళ్లించారు
- అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధుల్లో రూ.14,000 కోట్లను బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వం వాడేసింది



## ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ

- ఉగ్ర నెట్‌వర్క్ కేసులో కొత్త కోణం
- ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ సూసైడ్ బాంబర్ కోసం అన్వేషిస్తోందట.
- ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు, ఆ సమయంలో కారు నడిపిన డా.ఉమర్ నబీ దీని కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు ఓ అధికారి వెల్లడి
- ఉగ్ర నెట్‌వర్క్ కేసులో డా.ఆదిల్, డా.ముజమ్మిల్ గనాయ్ తదితర నిందితులు ఇప్పటికే అరెస్టు

## సంపద సృష్టి లేక తిరోగమనంలో ఏపీ

- ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైఎస్ జగన్ ఆందోళన
- 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరకరంగా మారింది
- కాగ్ విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి
- సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా పరిస్థితి ఉంది



**తాడేపల్లి**

ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా ఆర్థిక పరిస్థితి ఉందని జగన్ తెలిపారు. కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైఎస్ జగన్? వివరాలను ఎక్స్‌లో పోస్టు చేశారు. తక్కువ ఆదాయ వృద్ధి, తక్కువ మూలధన పెట్టుబడి, పెరిగిపోతున్న రుణభారం అంటూ జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా.. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరకరంగా మారింది. కాగ్ విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా పరిస్థితి ఉంది. టీడీపీ కూటమి - మిగతా3లో

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి

- ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందింది
- భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్
- మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారు



# క్రెడిట్ అంతా వారిదే

- సీఐఐ సమ్మిట్-2025 చరిత్ర సృష్టించింది: మంత్రి అనగాని..
- రాష్ట్రంలోని 3 ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు: మంత్రి అనగాని సత్యప్రసాద్
- సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేశారు
- పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన సత్తాను చాటారు
- మిగతా రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుండటంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టాయి



**అమరావతి**

విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించిందని, అన్ని జిల్లాలకు పరిశ్రమలు తీసుకొచ్చారని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదిక విశాఖ సీఐఐ సమ్మిట్-2025 అని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ఏపీని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేశ్ పెద్దఎత్తున శ్రమిస్తున్నారని ప్రశంసించారు. విశాఖ వేదికగా ఈనెల 14, 15వ తేదీల్లో సీసీఐ భాగస్వామ్య సదస్సు-2025 జరిగిన సంగతి తెలిసిందే. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు కష్టపడిన సీఎం చంద్రబాబు, - మిగతా3లో

# ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ



లఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో మరో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ సూసైడ్ బాంబర్ కోసం అన్వేషిస్తోందట. ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు, ఆ సమయంలో కారు నడిపిన డా.ఉమర్ నబీ దీని కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు ఓ అధికారి వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన నిందితుల విచారణలో.. ఉమర్ ఓ కరడుగట్టిన ఉగ్రవాది అని, తమ కార్యకలాపాల కోసం ఓ ఆత్మాహుతి బాంబర్ అవసరమని అతడు పట్టుబట్టినట్లు తెలిసింది. ఉగ్ర నెట్‌వర్క్ కేసులో డా.ఆదిల్, డా.ముజమ్మిల్ గనాయీ తదితర నిందితులు ఇప్పటికే అరెస్టయ్యారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు.. దక్షిణ కశ్మీర్‌లోని ఖాజీగుండ్‌లో పొలిటికల్ సైన్స్ చదివిన జాసిర్ ఎలియాస్ 'డానిష్'ను అదుపులోకి తీసుకున్నారు. తాను గత ఏడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ, ఉమర్ మాత్రం నన్ను ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడు" అని జాసిర్ తెలిపాడు. అయితే.. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం, ఇతర కారణాలతో అతడు వెనక్కి తగ్గడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. నిందితుల విచారణ ప్రకారం.. 2021లో డా.ముజమ్మిల్ గనాయీతో కలిసి తుర్కియే వెళ్లొచ్చిన తర్వాత ఉమర్‌లో మార్పు మొదలైంది. ఆ దేశంలో వారు జైషే మహమ్మద్ ప్రతినిధులను కలిసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పర్యటన తర్వాత ఉమర్, గనాయీ కలిసి బహిరంగ మార్కెట్ నుంచి పెద్దఎత్తున రసాయనాలను సేకరించడం ప్రారంభించారు. వీటిలో 360 కిలోల అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం అల్ ఫలా విశ్వవిద్యాలయ ప్రాంగణం సమీపంలో నిల్వ చేశారు. డిసెంబర్ 6న (బాబ్రీ మసీదు కూల్చివేత రోజు) భారీ పేలుళ్లకు ఉమర్ నబీ ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అంతలోనే ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కుట్ర బయటపడింది. ఇది కాస్త ఉమర్‌లో భయాందోళనకు దారితీయడం.. చివరకు ఎర్రకోట సమీపంలో ముందుగానే పేలుడు చోటుచేసుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నెల 10న చోటుచేసుకున్న ఈ పేలుడు ఘటనలో 13 మంది మరణించారు.

# ప్రపంచ బ్యాంకు నిధులు ఎక్కడ?




**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం రూ.14,000 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులను సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వం వినియోగించిందని ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.25 కోట్ల మహిళలకు రూ.10,000 చొప్పున నగదు బదిలీ చేయడానికి ఈ నిధులు దారి మళ్లించినట్లు విమర్శించింది. తద్వారా ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికలను ప్రభావితం చేసినట్లు ఆరోపించింది. కాగా, జన్ సూరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధుల్లో రూ.14,000 కోట్లను బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వం వాడేసిందని ఆరోపించారు. 'ఈ ఎన్నికల ఫలితం సమర్థవంతంగా కొనుగోలు ద్వారా లభించింది. జూన్ 21 నుంచి పోలింగ్ రోజు వరకు గెలుపు కోసం సుమారు రూ. 40,000 కోట్లు ఖర్చు చేశారు. ప్రజాధనంతో ప్రజల ఓట్లను కొనుగోలు చేశారు. ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన నిధులను మహిళలకు నగదు బదిలీల కోసం ఉపయోగించినట్లు నాకు తెలిసింది' అని ఆయన అన్నారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో డబ్బును తిరిగి పొందే సామర్థ్యం బీహార్ ఆర్థిక వ్యవస్థకు లేదని ఉదయ్ సింగ్ ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేయడానికి ఇప్పుడు చాలా తక్కువ నిధులు మిగిలి ఉన్నాయని విమర్శించారు. మరోవైపు జన్ సురాజ్ పార్టీ ప్రతినిధి పవన్ వర్మ కూడా ఈ ఆరోపణను పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఖజానా ఇప్పుడు ఖాళీ అయ్యిందని తెలిపారు. 'మా దగ్గర సమాచారం ఉంది. అది తప్పు కావచ్చు. అంతేకాకుండా రాష్ట్రంలోని మహిళలకు ఇచ్చిన రూ.10,000 మొత్తాన్ని వేరే ప్రాజెక్టు కోసం ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన రూ. 21,000 కోట్ల నుంచి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి గంట ముందు రూ.14,000 కోట్లు అందులో నుంచి తీశారు. రాష్ట్రంలోని 1.25 కోట్ల మహిళలకు పంపిణీ చేశారు' అని ఆరోపించారు. కాగా, ప్రజా ధనాన్ని స్పష్టంగా దుర్వినియోగం చేయడం, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీసే అనైతిక ప్రయత్నం ఈ చర్య అని జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది.

# తెరుచుకున్న శబరిమల.. భక్తులకు సూచనలివే!



**పథనంతిట్ట:** శబరిమలలో కొలువైన హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి సన్నిధానం ఈరోజు (నవంబరు 16) సాయంత్రం 5 గంటలకు తెరుచుకుంది. మేల్‌శాంతిగా ఎంపికైన ప్రసాద్ నంబూద్రి శనివారం ఉదయం పంపా బేస్ వద్ద ఇరుముడి కట్టుకుని, ఆదివారం సాయంత్రానికి సన్నిధానం చేరుకున్నారు. పద్దెనిమిది మెట్లను అధిరోహించిన తర్వాత ఆయన శబరిమల సన్నిధానం ద్వారాలకు హారతి ఇచ్చి, ఆలయం తలుపులును తెరిచారు. ఆ వెంటనే.. 'స్వామియే.. శరణం అయ్యప్పా' అనే భక్తుల శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది.

మండల పూజ సీజన్‌లో శబరిమలకు వచ్చే భక్తుల కోసం కేరళ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు మౌలిక సదుపాయాలను కల్పించింది. అదేవిధంగా కేరళ వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. వైద్య కళాశాల ప్రొఫెసర్లు మొదలు.. పీజీ విద్యార్థులను రంగంలోకి దింపి.. శబరిమల మార్గంలో ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు, తాత్కాలిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. పంపాబేస్‌లో 24 గంటలూ పనిచేసేలా వైద్య కేంద్రం పనిచేస్తుందని అధికారులు తెలిపారు. వైద్య శిబిరాలు ఎక్కడెక్కడున్నాయి? భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? అనే అంశాలపై దీర్ఘకాలిక వ్యాధులు, కొమార్బిడిటీస్‌తో బాధపడే భక్తులు అత్యవసర స్థితిలో ఎవరిని సంప్రదించాలి? అనే అంశాలపై మళయాలంతోపాటు.. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో పైన పేర్కొన్న భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### ట్రెకింగ్ మార్గంలో..

పంపాబేస్ నుంచి శబరిమల సన్నిధానం వరకు పలు చోట్ల అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా సముద్రమట్టానికి ఎత్తులో వెళున్నప్పుడు శ్వాస ఇబ్బందులు ఎదురయ్యే భక్తుల కోసం ఆక్సిజన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గంలో కొన్ని వైద్య కళాశాలలు బేస్ ఆస్పత్రులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పథనంతిట్ట జనరల్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కార్డియాలజీ ట్రీట్ మెంట్, క్యాథ్ ల్యాబ్ ట్రీట్ మెంట్ అందుబాటులో ఉన్నట్లు వివరించారు. పంపాబేస్ వద్ద అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. పంపాకు సమీపంలో ఉన్న అన్ని ఆస్పత్రులలో డీఫిబ్రిలేటర్లు, వెంటిలేటర్లు, కార్డియాక్ మానిటర్లు ఉంటాయని తెలిపారు. నీలక్కల్ బేస్ వద్ద పూర్తిస్థాయి ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. శబరిమల చరిత్రలోనే తొలిసారి పంపాబేస్, సన్నిధానం వద్ద ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. అటు అయ్యప్పస్వామి వంశస్తుల రాజ్యంగా పేర్కొనే పందలం వద్ద కూడా తాత్కాలిక డిస్పెన్సరీలు ఏర్పాటయ్యాయి. శబరిమలకు వచ్చే మార్గాల్లో అడూర్, వడసేరిక్కర, పథనంతిట్టల్లోనూ 24 గంటలు పనిచేసే ఆస్పత్రులు అందుబాటులో ఉన్నాయి.

### భక్తులకు ప్రభుత్వ సూచనలు

ప్రస్తుతం వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్న వారు తమ వైద్య రికార్డులను వెంట తెచ్చుకోవాలి

శబరి యాత్రకు కొద్దిరోజుల ముందు నుంచి నడక, తేలికపాటి వ్యాయామాలు చేయాలి

పంపాబేస్ నుంచి కొండను ఎక్కేప్పుడు వేగం పనికిరాదు. నిదానంగా కొండను అధిరోహించాలి. అవసరమైతే.. తరచూ విశ్రాంతి తీసుకోవాలి

కొండను అధిరోహించేప్పుడు అలసట, ఛాతీ నొప్పి రావడం, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా అనిపిస్తే.. తక్షణం వైద్య సాయం కోసం 04735 203232 నంబరుకు కాల్ చేయాలి

కాచి, చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి

వివిధ వ్యాధులతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాల్లో లభించే చిరుతిళ్లను తినకూడదు

నీలిమల, శరణ్‌గుత్తి ప్రాంతాల్లో పాములను పట్టుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ విషకీటకాలు కరిస్తే.. వెంటనే 04735 203232 నంబరుకు కాల్ చేయాలి. తాత్కాలిక వైద్య శిబిరాల్లో పాముకాటుకు విరుగుడు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి

## నవంబర్ 19న బిహార్‌లో కొత్త ప్రభుత్వం



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంటుంది. నవంబర్ 19న లేదా నవంబర్ 20 కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుదీరనుంది. పట్నాలోని గాంధీ మైదానంలో ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే.. ప్రధాని నరేంద్ర మోడీ షెడ్యూల్‌ను బట్టి ఈ రెండు తేదీల్లోనే ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉండనుందని సమాచారం. బిహార్ అసెంబ్లీకి జరిగిన 18వ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ 202 సీట్లు గెలుపొంది అధికారాన్ని నిలబెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల జాబితాను గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు ఎన్నికల సంఘం సమర్పించనుంది. అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రకటన రానుంది. ఎన్నికల్లో విజయదుంధుబి మోగించిన నితీశ్ కుమార్ నవంబర్ 17న సోమవారం క్యాబినెట్‌తో సమావేశం కానున్నారు. ఆ తర్వాత రాజ్‌భవన్‌కు వెళ్లి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వనున్నారు. గెలుపొందిన ఎన్డీఏ అభ్యర్థులు సమావేశమై తమ కూటమి నాయకుడిని ఎన్నుకుంటారు. అందరూ అమోదించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. గత పదమూడు పర్యాయాలు బిహార్‌ను ఏలుతున్న నితీశ్ మరోసారి సీఎం కుర్చీలో కూర్చోవడం లాంఛనమే కానుంది.

### డబుల్ సెంచరీ

యావత్ దేశం ఆసక్తికనబరిచిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది. అధికారంలోకి రావాలనుకున్న మహాఘట్‌బంధన్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డేఏ 202 స్థానాల్లో గెలుపొందింది.. మరో 12 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మహాఘట్‌బంధన్ బలపరిచిన సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ విజయం సాధించారు. కానీ, ఆయనకు అధికారం మరోసారి కలగానే మిగిలింది. ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయనేతగా రాణించాలనుకున్న ప్రశాంత్ కిశోర్‌ను ఓటర్లు తిరస్కరించారు. ఇక చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి



**అమరావతి** : భారత రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారని, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పాల్గొని ' ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. రాజ్యాంగం గొప్పదనం గురించి మాట్లాడే అవకాశం తనకు రావడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. మహిళలపై అసమానత రూపుమాపేందుకు జ్యోతి రావ్ పులే ఎంతో కృషి చేశారని, పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు సమానత్వం ఉండాలనేది సుప్రీంకోర్టు విధానం. న్యాయ రంగంలో మహిళలు రాణిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకిచ్చారని అన్నారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో నిపుణులను అందించే సత్తా భారత్‌కు వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## కూలిన రాతి గని..
## శిథిలాల కింద 15 మంది కార్మికులు

**సోనభద్ర:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సోన్ భద్రలో గని కూలిపోయింది. శిథిలాల కింద 15 మంది కార్మికులు చిక్కుకున్నారు. ఒక మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది వెలికీ తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సోనభద్రలోని ఒబ్రా పోలీస్‌స్టేషన్ పరిధిలోని బిల్లీ మార్కుండి మైనింగ్ ప్రాంతంలో శనివారం రాత్రి ఆ ఘటన జరిగింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ పాటు రెండు ప్రైవేట్ కంపెనీల రక్షణ బృందాలు, ఒబ్రా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ బృందం రక్షణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బద్రినాథ్ సింగ్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అదనపు పరికరాలు, యంత్రాలతో సహాయక చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ప్రమాద సమయంలో తొమ్మిది కంప్రెసర్లు పనిచేస్తుండగా, ప్రతి కంప్రెసర్ వద్ద ఒక్కొక్కరు విధులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## క్షమాపణలు చెప్పకపోతే
## చట్టపరమైన చర్యలు తప్పవ్..

టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ చేసిన ఆరోపణలను పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ తోసిపుచ్చారు. రాజ్ భవన్‌లో ఆయుధాలు ఇస్తున్నారని చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఆరోపణలు నిరాధారమని.. క్షమాపణలు చెప్పకపోతే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. సొంత రాష్ట్ర పోలీసులను నమ్మడం లేదా? దీని వెనుక అంతర్గత రాజకీయాలు ఉన్నాయా? అంటూ ఆయన ప్రశ్నించారు. రాజ్‌భవన్‌లో ఆయుధాలు కోసం వెతకడం అంటే అంధుడు చీకటి గదిలో నల్లపిల్లి కోసం వెతుకుతున్నట్లుగా ఉంటుందంటూ ఎద్దేవా చేశారు. రాజ్‌భవన్ ప్రజల కోసం తెరిచే ఉందని.. ఉదయం 5గంటల నుంచి సామాన్య ప్రజలు, పౌర సమాజం సభ్యులు, మీడియా రాజ్‌భవన్‌కు వచ్చి ఆయుధాలు ఉన్నాయో లేవో చూసుకోవచ్చన్నారు.

# పెరిగిన లోకేష్ ఇమేజ్



**విజయవాడ :** బీహార్ లో ఎన్డీఏ దూసుకెళ్లింది. జేడీయుతో పాటు బిజెపి భారీ విజయం దిశగా దూసుకు వెళ్తోంది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సంబరాల్లో మునిగిపోయాయి. ఏపీలో సైతం సందడి నెలకొంది. సరిగ్గా విశాఖలో పెట్టుబడుల సదస్సు ప్రారంభమైన వేళ.. బీహార్లో ఎన్డీఏ విజయం చంద్రబాబుతో పాటు లోకేష్ లో ఎనలేని ఆనందం నింపింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సంగతి తెలిసిందే. పైగా ఈ గెలుపులో మంత్రి నారా లోకేష్ సైతం కీలక భాగస్వామి కావడం విశేషం. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రెండు రోజులు మంత్రి నారా లోకేష్ బీహార్లో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ఎన్డీఏ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి లోకేష్ ప్రత్యేక ఆహ్వానం అందే అవకాశముంది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలుగా టిడిపి, జనసేన ఉండడంతో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు సైతం బిజెపి పెద్దలు ఆహ్వానించే అవకాశం ఉంది. కానీ మంత్రి నారా లోకేష్ ను ప్రత్యేక అతిథిగా భావించే ఛాన్స్ కూడా కనిపిస్తోంది.వాస్తవానికి సీఎం చంద్రబాబు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తానని ప్రకటించారు. కానీ ఇంతలో విశాఖ పెట్టుబడుల సదస్సు, ఆపై విదేశీ పర్యటనలతో ఆయన బిజీగా మారారు. బీహార్లో తెలుగు ఓటర్లు తక్కువే అయినా.. ఏపీలో నిర్మాణరంగంలో బీహార్ వాసులు ఎక్కువ. ముఖ్యంగా అమరావతి తో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో బీహార్ కార్మికులు ఎక్కువగా ఉంటారు. ఆపై రాష్ట్రంలో చాలా రంగాల్లో బీహార్ కార్మికులు పనిచేస్తుంటారు. ప్రస్తుతం ఏపీలో యూత్ ఐకాన్ గా ఉన్నారు లోకేష్. అనేక రకాలుగా తనను తాను ప్రూవ్ చేసుకొని నిలబడగలిగారు. అందుకే కేంద్ర పెద్దలు నారా లోకేష్ ను ఎన్నికల ప్రచారానికి పంపాలని చంద్రబాబును కోరినట్లు తెలుస్తోంది. వారి కోరిక మేరకు మాత్రమే బీహార్లో లోకేష్ పర్యటించారు. ఎన్డీఏ విధానాలు చెప్పడంతో పాటు ఏపీలో వన్ చాన్స్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చేసిన విధ్వంసాన్ని వారికి వివరించారు. బీహార్ కు అటువంటి పరిస్థితి రాకుండా చూసుకోవాలని సూచించారు. ఇవి అక్కడి ప్రజల్లోకి బలంగా వెళ్లినట్లు తెలుస్తోంది.ఇటీవల ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖ ఏర్పాటు కానుంది. ప్రపంచ ఐటి దిగ్గజ సంస్థలు సైతం వస్తున్నాయి. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోటీపడి మరి పరిశ్రమలను తెస్తున్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం జరిగిన తర్వాత జాతీయస్థాయిలో సైతం లోకేష్ పేరు మార్మోగిపోయింది. లోకేష్ ఇమేజ్ జాతీయస్థాయిలో పెరిగింది. అటు బీహార్ లో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షం నడుస్తోంది. ఈ తరుణంలో లోకేష్ ను ప్రచారంలో దింపడం ద్వారా ఎన్డీఏకు మద్దతు పెంచవచ్చు అన్న ఆలోచనలో పడ్డారు కేంద్ర పెద్దలు. లోకేష్ కు ప్రచారానికి పిలవగా ఆయన నాలుగు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ నాలుగు ప్రాంతాల్లో ఎన్డీఏ ఘనవిజయం సాధించింది. దీంతో లోకేష్ కు మరింత పేరు వచ్చింది. జాతీయస్థాయిలో బిజెపి పెద్దలు సైతం లోకేష్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది.

**ప్రపంచాన్ని చుట్టేసిన లోకేష్**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖ మంత్రిగా కూడా కొనసాగుతున్నారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ వ్యవహరిస్తున్నారు. కానీ నారా లోకేష్ గత ఏడాదిన్నర కాలంగా కలవని పారిశ్రామికవేత్త లేరు. ఐటీ దిగ్గజ సంస్థల అధినేతలు లేరు. వాటి ఫలితాలు ఈ పెట్టుబడుల సదస్సులో కనిపించనున్నాయి. మంత్రి నారా లోకేష్ ఒకవైపు ప్రభుత్వ పాలన, తన శాఖ పనితీరు, టిడిపి రాజకీయ వ్యవహారాలు చూస్తూనే.. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ పారిశ్రామికవేత్తలతో భేటీకి అవకాశం ఉంటే.. అక్కడకు వెళ్లి ఏపీని ప్రమోట్ చేశారు. అమెరికాలో ఏకంగా గూగుల్ క్లౌడ్ హెడ్ తో సమావేశం కూడా అయ్యారు. ఆ సమావేశమే విశాఖ ఏఐ హబ్ గా మారేందుకు బీజం పడింది.ఒకసారి మంత్రి నారా లోకేష్ ను చూస్తే ఆయన తనను తాను మార్చుకునే తీరు ఇట్టే ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఏపీ కోసం ఆయన అదే తరహా ప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడులతో పాటు పారిశ్రామికవేత్తలను ఆకర్షించడంలో సీఎం చంద్ర బాబు కంటే మెరుగైన పనితీరు కనబరుస్తున్నారు. ఒకప్పుడు మైక్రోసాఫ్ట్ను హైదరాబాద్కు తీసుకురావడంలో చంద్రబాబు కృషి ఉంది. ఇప్పుడు లోకేష్ సైతం తనకంటూ అటువంటి ముద్ర కోసం ప్రయత్నాలు చేశారు. పారిశ్రామిక వర్గాలతో టచ్ లోకి వెళ్లిపోతున్నారు. అయితే ఆయన చేసిన ప్రయత్నాలు కొంతవరకు వర్కౌట్ అవుతూ వచ్చాయి. ఈరోజు పెట్టుబడులు, విశాఖకు వచ్చే దిగ్గజ పరిశ్రమలు, వారితో జరిపే చర్చల్లో లోకేష్ పనితీరు బయటపడనుంది. లోకేష్ తనను తాను మార్చుకున్న తీరు.. పాలనలో తాను వ్యవహరిస్తున్న తీరు మాత్రం ఆయన రాజకీయంగా బలపడేందుకు ఎంతగానో దోహదం చేయనుంది. ప్రతి మనిషి నిశితంగా ఆయనను గమనిస్తున్నారు. ఒకప్పుడు విమర్శించే వారు సైతం సానుకూలంగా చూస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులు సైతం అంతర్గత చర్చల్లో లోకేష్ పని తీరును మెచ్చుకుంటున్నారు. ఎందుకంటే ఆయనకు కావాల్సింది ఏముందిమంత్రి నారా లోకేష్ ఇప్పుడు బహుళ పాత్ర పోషిస్తున్నారు. రాజకీయాల్లో తనకంటూ ఒక మార్కు చాటుకున్నారు. పాలనలోనూ తనదైన పాత్రను పోషిస్తున్నారు. ఏపీ భవిష్యత్తు కోసం చాలా రకాలుగా ఆలోచనలు చేస్తున్నారు. ఒక బాధ్యతాయుతమైన పాత్రతో ముందుకు సాగుతున్నారు. అసలు రాజకీయాలకి పనికిరాడు అని ముద్రవేశారు. చంద్రబాబుకు తగిన తనయుడు కాదని నిర్ధారించేశారు. కానీ ఆ చిక్కుముళ్లను, అవమానాలను తట్టుకుని నిలబడ్డారు నారా లోకేష్. ఒక్క మాటలో చెప్పాలంటే విశాఖ పెట్టుబడుల సదస్సు ఒంటి చేత్తో నడిపించే శక్తిగా మారారు లోకేష్. తప్పకుండా విశాఖ సదస్సు గేమ్ చేంజర్ గా నిలిచే అవకాశం ఉంది

# డ్రోన్ ట్యాక్సీలు...



**కర్నూలు :** ఏపీవాసులకు సీఎం చంద్రబాబు శుభవార్త వినిపించారు. ఏపీలో త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. విశాఖ సీఐఐ సదస్సులో మాట్లాడిన చంద్రబాబు.. డ్రోన్ ట్యాక్సీలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు వర్చువల్గా శంకుస్థాపన జరిగింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ.. తిరుపతి, సత్యసాయి జిల్లాలలో స్పేస్ సిటీలను అభివృద్ధి చేయనున్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.విశాఖపట్నం వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను ప్రారంభిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఏపీని పెట్టుబడులకు గేట్ వేగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మరోవైపు సీఐఐ సదస్సుకు 72 దేశాల నుంచి 522 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అలాగే 2,500 మంది పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. ఏపీ ప్రభుత్వం టెక్నాలజీ రంగం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ క్రమంలోనే ఏరో స్పే?స్, డ్రోన్, డిఫెన్స్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్న సంగతిని చంద్రబాబు వివరించారు. మరోవైపు చంద్రబాబు ప్రకటన తర్వాత డ్రోన్ ట్యాక్సీ అంటే ఏమిటనే దానిపై చర్చ మొదలైంది.డ్రోన్ ట్యాక్సీ అనేది ఓ ఎలక్ట్రిక్ ఎయిర్ క్రాఫ్ట్. ఇది రిమోటెడ్గా లేదంటే స్వయంగా పనిచేస్తుంది. డ్రోన్ ట్యాక్సీ సాయంతో ప్రయాణికులను, సరుకులను రవాణా చేస్తుంటారు. డ్రోన్ ట్యాక్సీనే ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వెహికల్ అని పిలుస్తుంటారు. రవాణాకు వేగవంతమైన, సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందించేందుకు ప్రపంచంలోని పలు దేశాలు ఈ డ్రోన్ ట్యాక్సీలను అభివృద్ధి చేస్తున్నాయి. చైనా వంటి కొన్ని దేశాలలో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.మరోవైపు డ్రోన్ టాక్సీలు హెలికాప్టర్ల మాదిరిగానే పనిచేస్తాయి. అయితే పైలెట్ సాయం లేకుండానే తక్కువ దూరం ప్రయాణాలకు ఇవి ఉపయోగపడుతుంటాయి. ప్రయాణికులకు ఒకచోట నుంచి మరోచోటకు వేగంగా తీసుకెళ్లటంలో డ్రోన్ ట్యాక్సీలు ఉపయోగపడుతున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలకు కూడా చెక్ పెట్టొచ్చని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. విశాఖపట్నం సీఐఐ సదస్సు వేదికగా సీఎం నారా చంద్రబాబు నాయుడు. కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ చేతుల మీదుగా వర్చువల్గా ఈ కార్యక్రమం జరిగింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీని నిర్మించనున్నారు. మొత్తంగా 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం జరగనుంది. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో టెస్టింగ్–సర్టిఫికేషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తారు.అలాగే 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చేలా సౌకర్యాలు కల్పిస్తారు. ఇక తిరుపతి, శ్రీసత్యసాయి జిల్లాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు చేయనున్నారు. స్పేస్ సిటీ వలన 10 సంవత్సరాలలో రూ.25వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా. అలాగే 35 వేల మందికి ఉపాధి లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. ఈ డ్రోన్ సిటీ , స్పేస్ సిటీలకు కేంద్రం సహకరించాలని చంద్రబాబు కోరారు.

## చంద్రబాబుకు గుడివాడ అమర్నాథ్ కౌంటర్

సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో మూడు సార్లు ఇలానే సీఐఐ సదస్సులు నిర్వహించారు. 2014-19 మధ్యలో లక్షకోట్లు పెట్టుబడులు వస్తాయని నమ్మించారు. మొత్తం మీద 35వేలకోట్లు మాత్రమే రూపాంతరం చెందాయి. వచ్చాయి. లక్షల ఉద్యోగాలు వస్తాయని యువతకి లేని పోని ఆశలు పెట్టి నమ్మించి మోసం చేశారు. మా ప్రభుత్వంలో సదస్సు నిర్వహించాం. కానీ పారదర్శంగా ఎంవోయూలు కుదుర్చుకోవాలని వైఎస్సార్సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సీఐఐ సదస్సులో కొత్తగా ఏం తీసుకొచ్చారో క్లారిటీ ఇవ్వలేకపోయారని ధ్వజమెత్తారు.



## సంపద సృష్టి లేక తిరోగమనంలో ఏపీ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పనితీరును గమనిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనపడతాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్ను ఆదాయాల వార్షిక వృద్ధి కేవలం 7.03% మాత్రమే ఉంది. 2025-26లోనైనా రాష్ట్రం ఆర్థికంగా కోలుకుంటుందని చాలామంది ఆశించారు. కానీ, కాగ్ విడుదల చేసిన గణాంకాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. సొంత ఆదాయాలు ఏమాత్రం పెరగకపోగా, మూలధన పెట్టుబడులు కూడా గణనీయంగా తగ్గిపోతుంది. అయినప్పటికీ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందంటూ ఎలా ప్రచారం చేస్తారు?. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్డీపీ వృద్ధిని 12.02%గా ప్రభుత్వం ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆ వృద్ధిని 17.1%గా లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఫలితాలు దారుణంగా ఉన్నట్లు కాగ్ నివేదికలే తేల్చి చెప్తున్నాయి. సంపద సృష్టి లేకపోవటంతో రాష్ట్రం తిరోగమనంలో ఉంది. కానీ, అభివృద్ధిలో వేగంగా పరుగులెత్తుతోందంటూ ఎలా మాట్లాడతున్నారు?' అని ప్రశ్నించారు.

## క్రెడిట్ అంతా వారిదే

-మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేశ్పై ప్రశంసలు కురుస్తున్నాయి. కాగా, సమ్మిట్ విజయవంతం కావడంపై తాజాగా మంత్రి అనగాని స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. 'ఏపీని పెట్టుబడుల హబ్గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారు. పెట్టుబడులను ఏపీకి తేవడంలో చంద్రబాబు మరోసారి తన సత్తా చాటారు. మూడు ప్రాంతాలకూ సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను అనుసరిస్తుండడంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టాయి. మొత్తం రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాలు రావడం ఏపీపై పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు కుదరడమనేది పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వెళ్లడం.. ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం. సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించింది. ప్రతి జిల్లాకూ పరిశ్రమలను తీసుకొచ్చారు. విశాఖలో సదస్సు జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేశారు' అని కొనియాడారు.

## కీలక మలుపులు తిరుగుతున్న పరకామణికేసు



**తిరుమల :** తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక ఫిర్యాదుదారు సతీష్ కుమార్ అనుమానాస్పదంగా చనిపోయారు. ఆయన మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఏవీఎస్ఓ). ఈ ఘటన నవంబర్ 13, 2025న జరిగింది. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి గ్రామం వద్ద రైల్వే ట్రాక్ మీద ఆయన మృతదేహం దొరికింది. సతీష్ కుమార్ వయసు 45 సంవత్సరాలు. తిరుపతి సమీపంలో నివసించేవారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉదయం 7 గంటల సమయంలో స్థానికులు మృతదేహాన్ని చూశారు. రైలు ఢీకొని చనిపోయినట్లు కనిపించినా, శరీరంపై గాయాలు అసహజంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. తాడిపత్రి పోలీసులు అనుమానాస్పద మరణం కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్మార్టంకు తరలించారు. ఫోరెన్సిక్ బృందం పరిశీలిస్తోంది. కుటుంబ సభ్యులు ఆత్మహత్య కాదని, హత్యే అని చెబుతున్నారు. పరకామణి చోరీ కేసు 2023 ఏప్రిల్లో మొదలైంది. భక్తులు సమర్పించిన బంగారు, నగలు, విదేశీడాలర్లను రవికుమార్ అనే పెద్దజీయర్ మఠం ఉద్యోగి దొంగిలిస్తూండగా పట్టుకున్నారు. ఆయనపై సతీష్ కుమార్ మొదటి ఫిర్యాదు చేశారు. పెద్ద జీయర్ మఠం గుమస్తా రవి కుమార్ 920 అమెరికన్ డాలర్లు దొంగిలిస్తూ దొరికిపోయారని కేసు నమోదు చేశారు. అయితే ఆ తర్వాత ఆయన రవికుమార్ తో లోక్ అదాలత్ లో రాజీ చేసుకున్నారు. దొంగతో రాజీ చేసుకోవడం ఏమిటన్న విమర్శలు వచ్చాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 2025 అక్టోబర్లో హైకోర్టు ఆదేశంతో సీఐడీ దర్యాప్తు మొదలైంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో బృందం విచారణ ప్రారంభించారు. రవికుమార్ ఆస్తులను కొన్ని టీటీడీ పేరన రిజిస్టర్ చేసి..మిగతా పెద్ద మొత్తంలో ఆస్తులను ఇతర వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ అధికారులు స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయి. సతీష్ కుమార్ను నవంబర్ 6న తిరుపతి పద్మావతి అతిథి గృహంలో విచారించారు. మరోసారి హాజరు కావాలని నోటీసు ఇచ్చారు. ఆ తర్వాతే ఆయన చనిపోయారు. దీంతో హత్య అనుమానం పెరిగింది. సతీష్ మొబైల్, వాహనం ఇతర విషయాలను సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నారు.సతీష్ కుమార్ ను ఎవరైనా హత్య చేశారా.. పరకామణి కేసులో ఆయన ఎవరి ఒత్తిడితో రాజీ చేసుకున్నారు.. రవికుమార్ ఆస్తులను ఎవరెవరు రాయించుకున్నారన్నది ఆయనకు తెలిసే అవకాశం ఉంది. ఒత్తిడి చేసిన పెద్దలే.. అసలు నిందితులు అవుతారు. ఆ విషయాలన్నీ? సతీష్ కుమార్ బయట పెడితే.. కేసు చిక్కుముడి వీడిపోతుంది. ఇలాంటి సమయంలో ఆయన అనుమానాస్పదంగా మృతి చెందడం సంచలనంగా మారింది

**మారిన నగరవాసుల అభిరుచి**

**వారాంతంలో ఆహ్లాదం, ఆరోగ్యం వైపు అడుగులు**

నేటి కాలంలో పని ఒత్తిడి, తీరికలేని జీవనశైలి కారణంగా ప్రతి ఒక్కరు సతమతమవుతున్నారు. వివిధ కారణాల వల్ల ప్రశాంతతను కోల్పోతున్నారు. దీంతో అందులోంచి బయట పడేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు వారాంతాలను తమ అభిరుచికి అనుగుణంగా మార్చుకుంటున్నారు. ఒకప్పుడు వారాంతమంటే విశ్రాంతి తీసుకునే రోజు ఉండేది. లేకపోతే మహా అయితే సినిమాలకు కుటుంబంతో లేదా మిత్రులతో వెళ్లేవారు. మరికొద్దిమంది గోదావరి ఒడ్డున కూర్చుని నది, ప్రకృతి అందాలను ఆస్వాదించేవారు. క్రమక్రమంగా కాలం పరిణామం చెందుతూ వచ్చింది. మరిప్పుడో అడుగడుగునా యువత, మధ్యవయస్కులు వారాంతం రాగానే వారి లక్ష్యం ఆహ్లాదాన్ని అన్వేషించడమే. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా వారి అలవాట్లను మార్చుకుంటున్నారు. ఆదివారం వస్తే కుటుంబ సభ్యులు, స్నేహితులు కొత్త అందాలకు అన్వేషిస్తున్నారు. ఒకప్పుడు బడ్జెట్ చూసుకునే ప్రజలు ఇప్పుడంతా ఆహ్లాదం వైపు అడుగులు వేస్తున్నారు. ఆహ్లాదం వైపు అడుగులు: ఆధునిక జీవనశైలికి అనుగుణంగా నగరంలో పలు వాణిజ్య, పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నారు. విలాసవంతమైన హోటళ్లతోపాటు పాత రుచులనే కొత్తగా పరిచయం చేస్తున్నారు. తెల్లవారుజామున బిర్యానీ వంటివాటిని ఆస్వాదిస్తున్నారు. రాజమహేంద్రవరంలోని ఏవీఏ రోడ్డు, జేఎన్రోడ్డు, కంబాలచెరువు తదితర ప్రాంతాల్లోని హోటళ్లలో పబ్ కల్చర్ను ఆస్వాదిస్తున్నారు.
ట్రెండ్?కు అనుగుణంగా: వారాంతాల్లో షాపింగ్కు విపరీతమైన క్రేజ్ ఉంది. దానికి తగ్గట్లుగా నగరంలో 20కిపైగా మాల్స్ ఉండగా అందులో కొన్నిచోట్ల పిల్లలకు ప్లేజోన్లు సైతం ఏర్పాటు చేశారు. వారాంతాల్లో మాత్రమే ఏర్పాటయ్యే మార్కెట్లూ ఉన్నాయి. రూఫ్టాప్ కెఫేలు, రివర్ వ్యూ రెస్టారెంట్లకు నగరంలో కొదవలేదు. ప్రధానంగా దానవాయిపేట, ఏవీఏ రోడ్డు, తిలక్రోడ్డు, జేఎన్రోడ్డు, ప్రకాశంనగర్ తదితర ప్రాంతాలలో కాఫీ, టీ కెఫేల్లో అందమైన అలంకరణలను చేసి సెల్ఫీ హబ్లుగా వీటిని మారుస్తున్నారు.పర్యటకానికి మన్యం అనుకూలం: నగరం నుంచి మన్యం ప్రాంతానికి వారాంతాల్లో సుమారు 5-8 వేల మంది వెళ్తున్నారని అంచనా. మంచు సోయగాలు, ప్రకృతి అందాలు, జలపాతాలను వీక్షించేందుకు పోటీపడుతున్నారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్ ఖేల్...ఖతం...

## బైబై... టాటా... గుడ్ బై... గయా

బిహార్ ఎన్నికల చిత్రం స్పష్టమైంది. 243 స్థానాల్లో 203 స్థానాలతో ఎన్డీఏ రికార్డు విజయం దిశగా దూసుకుపోయింది, మహాకూటమి ఖాతాలో 35 సీట్లు మాత్రమే వస్తున్నాయి. 2020తో పోలిస్తే ఎన్డీఏ 70కి పైగా సీట్లు సాధించగా, మహాకూటమికి అంతే నష్టం జరిగింది. కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది, కేవలం 4 సీట్లు మాత్రమే సాధించింది. కాంగ్రెస్ మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. అయితే ఇది కొత్తేమీ కాదు, 2014 నుంచి 2025 వరకు చూస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ఓటమికి అలవాటు పడి ఉంటుంది.అయితే, గత 11 ఏళ్లలో కాంగ్రెస్ ఎన్ని ఎన్నికల్లో ఓడిపోయిందో, ఏయే రాష్ట్రాల్లో ఓడిపోయింది గత 11 ఏళ్లలో మూడుసార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికలు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఇది 11 సంవత్సరాల వ్యవధిలో మూడు పూర్తి సైకిల్స్‌ను కవర్ చేస్తుంది.మొదటి ఎన్నిక- 2014లో 16వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి, అప్పుడు ఏప్రిల్ 7 నుంచి మే 12 వరకు 9 దశల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 543 స్థానాలకు 8,251 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 66.4 శాతం పోలింగ్ నమోదైంది, ఇది అప్పటి వరకు అత్యధికం. ఫలితాల్లో బీజేపీ 282 సీట్లు గెలుచుకుంది, ఇది 272 సీట్ల మెజారిటీ కంటే ఎక్కువ, అయితే కాంగ్రెస్ కేవలం 44 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఈ ఎన్నికల నుంచే కాంగ్రెస్ కేంద్రంలో అధికారం కోల్పోయింది.రెండో ఎన్నిక- 2019లో 17వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి, అప్పుడు ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు 7 దశల్లో పోలింగ్ జరిగింది. ఇక్కడ కూడా 543 సీట్లు ఉన్నాయి. 67.4 శాతం పోలింగ్ జరిగింది. బీజేపీ 303 సీట్లు సాధించగా, కాంగ్రెస్ కేవలం 52 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మూడో ఎన్నిక- 2024లో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 7 దశల్లో ఎన్నికలు జరిగాయి. 65.79% ఓటింగ్ జరిగింది. బీజేపీ 240 సీట్లు గెలుచుకోగా, ఎన్డీఏ మొత్తం 293 సీట్లు సాధించింది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకుంది, ఇది 2014 తర్వాత అత్యుత్తమ ప్రదర్శన.ఈ ఎన్నికలు జాతీయ రాజకీయాలను బీజేపీ కేంద్రంగా మార్చాయి, ఇక్కడ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ బలమైన ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది, దేశంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలోనూ, క్షేత్ర స్థాయిలోనూ ఆ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలపైన ఆధారపడి ఉండటంతో హస్తం పార్టీకి ఈ దుస్థితి పట్టింది. అదే కర్ణాటక, తెలంగాణలో జాతీయ పార్టీగానే కాంగ్రెస్ పోటీ చేసి అధికారంలోకి వచ్చింది. కానీ మిగిలిన చోట్ల ప్రాంతీయ పార్టీలు ఇచ్చే సీట్లపైనే ఆధారపడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 2004కు ముందు పరిస్థితులు ఏంటి? 2014 తర్వాత ఏంటి? అన్నది కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూస్తేనే అర్థమవుతుంది. పదేళ్లు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలాన్ని పెంచుకోలేకపోయింది.. నెహ్రూ కాలం నుంచి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలోనూ ఉత్తర్ ప్రదేశ్ లో కాంగ్రెస్ కు మంచి పట్టు ఉండేది. పటిష్టమైన ఓటు బ్యాంకు ఉండేది. కానీ రాను రాను రాహుల్ గాంధీ జమానాకు వచ్చే సరికి ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల్లో తమ పట్టును కోల్పోయింది. ఒకప్పుడు ఈ ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పిడికిలి బిగించి గెలిచేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బీజేపీని తట్టుకోవాలంటే ప్రాంతీయ పార్టీలతో కలసి వెళ్లాలని అనుకోవడమే ఆ పార్టీ తనకు తానే ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి వచ్చింది. కేవలం రాజస్థాన్, మధ్య ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రమే ఒంటరిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మిగిలిన రాష్ట్రాల్లో మాత్రం ప్రాంతీయ పార్టీల మద్దతు కోసం అర్రులు చాస్తుంది. బీహార్ లోనూ కాంగ్రెస్ పార్టీ ఆర్జేడీ బలపడటానికి పరోక్షంగా కారణమయింది. బలమైన కాంగ్రెస్ నేతలు విడిపోయి ప్రాంతీయ పార్టీలు పెట్టుకున్నారు. అది కూడా పార్టీకి ఇబ్బందిగా మారింది. మహారాష్ట్రలోనూ పొత్తులతోనే బరిలోకి దిగింది. ఒకప్పుడు బలమైన నాయకత్వం రాష్ట్రాల్లో ఉండేది. కానీ రానురాను రాష్ట్రాల్లో లీడర్ షిప్ బలహీనంగా మారింది. బీహార్ లోనూ అదే జరిగింది. మహా ఘట్ బంధన్ పేరుతో కూటమి ఏర్పాటు చేసుకున్నప్పటికీ, రాహుల్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పాదయాత్ర చేపట్టినప్పటికీ రాష్ట్రాల్లో బలహీనమవుతుంది. కాంగ్రెస్ బీహార్ లో సింగిల్ డిజిట్ కు పడిపోయినా ఆశ్చర్యం లేదు. ఎంఐఎం కంటే తక్కువ స్థానాల్లో లీడ్ లో ఉంది. అదీ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనే అది మెజారిటీలో కనిపిస్తుంది. నిజానికి బీహార్ లో మోదీ, నితీష్ కుమార్ అంటే నమో కాంబినేషన్ బాగా వర్క్ అవుట్ అయింది. ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలు కూడా బాగా పనిచేశాయి. నితీష్ కుమార్ కు ముఖ్యంగా మహిళల ఓట్లు అనుకూలంగా ఏకపక్షంగా పడినట్లు కనిపిస్తుంది. నితీష్ కుమార్ ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేయడంతో అనేక కుటుంబాలు ఆనందంగా ఉన్నాయి. అలాగే ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు నితీష్ కుమార్ పది వేల రూపాయలు మహిళల ఖాతాల్లో జమ చేయడం కూడా కూటమికి కలిసి వచ్చింది. సీమాంచల్ లో ఆర్జేడీకి పట్టుంది. అలాంటి ప్రాంతంలోనూ బీజేపీ, జేడీయూలు గెలవడమంటే ప్రజలు ఇక ఎన్డీఏ కూటమికి తిరుగులేని విజయాన్ని అందించడానికి సిద్ధమయినట్లు కనిపించింది.ఇక ఎన్డీఏ కూటమి తొలి నుంచి ఒక పద్ధతి ప్రకారం వెళుతుంది. సీట్ల సర్దుబాటులోనూ ఎలాంటి అలకలు, ఇబ్బందులు లేకుండా చూసుకోగలిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ కుమార్ ను ప్రకటించింది. అదే సమయంలో అన్ని సామాజికవర్గాల నేతలను దగ్గరకు తీసుకుని ఓటర్లకు దగ్గరయ్యే ప్రయత్నం ఎన్డీఏ కూటమి చేసింది. ఇక పోల్ మేనేజ్ మెంట్ విషయంలో కానీ, ప్రచారంలో కానీ బీజేపీ కూటమి మహా ఘట్ బంధన్ కంటే ముందంజలో ఉంది. ఆర్జేడీ వస్తే అవినీతి హెచ్చుమీరిపోతుందన్న బీజేపీ అందులోనూ మోదీ పదే పదే చేసిన ప్రచారం ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లింది. అన్నీ కలిసి బీజేపీ కూటమిని కలసి వచ్చినట్లే కనిపిస్తుంది. ఇక మోదీకి తిరుగులేదు. వరసగా ఒక్కొక్క రాష్ట్రంలో కాంగ్రెస్ ను దానికి మద్దతిచ్చే పార్టీలను ఖతం చేస్తూ పోతుంది.దీన్ని బట్టి చూస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. అందుకే రాహుల్ గాంధీ డైలాగ్ లాగానే కాంగ్రెస్ ఖేల్...ఖతం... బైబై... టాటా... గుడ్ బై... గయా అన్న డైలాగు గుర్తుకొస్తుంది

# జానపద సినీ కథానాయకుడు కాంతారావు



తెలుగు సినీరంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజుల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జానపద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు.తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండితెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతారావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నారదుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన 'లవకుశ' సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. ఆయన స్వీయ చరిత్ర "అనగనగా ఒక రాకుమారుడు". తెలంగాణలోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగువేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు.ఏడాది వయసులోనే తండ్రిని కోల్పో యారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన 'నిర్దోషి' (1951), 'ప్రతిజ్ఞ' (1953) మొదలుకుని 450కి పైగా సినిమాల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయ కుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా 'సప్త స్వరాలు', 'గండర గండడు', 'ప్రేమ జీవులు', 'గుండెలు తీసిన మొనగాడు' సినిమాలు తీశారు. రామారావు, నాగేశ్వరరావులకు సమకాలికులుగా కొన్ని సందర్భాలలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో "తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వరరావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు. ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 2000లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరించింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. 'నారదుడి' పాత్రకు కాంతా రావును తప్పించి మరెవరినీ ఊహించు కోలేనంతగా మెప్పించాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్ర ల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు. కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్తస్వరాలు (1969)బీ గండర గండడు (1969)బీ ప్రేమ జీవులు (1971)బీ గుండెలు తీసిన మొనగాడు (1974)బీ స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్‌లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. 'సప్త స్వరాలు' 'గండర గండడు' వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. 'ప్రేమ జీవులు' సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీరంగంలోనే వెతుక్కోవాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు. ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టు కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరాబాద్ చేరారు. చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళు చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతంగా చాలా ఇబ్బందులుపడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవున్నారు. అడపాదడపా సినీ పెద్దలు ఎవరయినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు. ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్క సంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు. సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతారావు, తన 85వ ఏట, 2009 మార్చి 22నక్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్‌లో మరణించారు.

# భాషా శాస్త్రవేత్త ఆదిరాజు



తెలంగాణలో విద్యావైజ్ఞానిక రంగాల అభివృద్ధికీ, సాంస్కృతిక పునరుజ్జీవనానికీ నిరంతరం కృషి చేసిన వైతాళి కుడు, ప్రసిద్ధ రచయిత, చరిత్రకారుడు ఆదిరాజు వీరభద్రరావు. తెలంగాణ ప్రాంతపు చరిత్ర, సంస్కృతిపై విశేష పరిశోధన చేసిన గొప్ప భాషా శాస్త్రవేత్త. ఆయన సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ నిర్మాతగా, శాసన పరిశీల కునిగా, బాలవాఙ్మయ కర్తగా, ఉత్తమ అధ్యాపకునిగా, తెలంగాణ సాంస్కృతిక వికాస చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో గ్రంథాలయ అధికారిగా, కార్యదర్శిగా, అధ్యక్షులుగా పనిచేశారు. విజ్ఞాన చంద్రిగా గ్రంథమాల కార్యాలయ ప్రముఖులుగా, ఆంధ్ర జనసంఘ కార్యవర్గ సభ్యులుగా, లక్ష్మణరాయ పరిశోధకమండలి కార్యదర్శిగా, ఆంధ్ర సారస్వతపరిషత్తు స్థాపక సభ్యులుగా, ఆంధ్ర చంద్రికా గ్రంథమాల ప్రధాన సంపాదకులుగా, విజ్ఞానవర్ధినీ పరిషత్తు సభ్యులుగా, సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ ప్రధాన సంగ్రాహకులుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులుగా. బహుముఖ సేవలను అందించారు. ఆదిరాజు వీరభద్రరావు (16.11.1892 - 28.9.1973) 1892 నవంబర్ 16న ఖమ్మం జిల్లా దెందుకూరులో వెంకమ్మ, లింగయ్య పంతులకు జన్మించారు. తల్లి దండ్రులు చిరుప్రాయం లోనే మరణించగా, శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం వ్యవ స్థాపకులైన రావిచెట్టు రంగారావు ఆదిరాజును చేరదీశారు. దాంతో హైదరా బాదులోని చాదర్‌ఘాట్ హైస్కూలులో మెట్రిక్ చదివారు.1901లో కొత్తగా స్థాపించిన శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం నిర్వహణలో భాగస్వామ్యం వహించే అవకాశం వీరభద్రరావు లభించింది. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం గ్రంథాలయానికి తొలి గ్రంథపాలకులుగా ఆదిరాజు వీరభద్రరావు నియమితులైనారు. విఖ్యాత పరిశోధకులు కొమర్రాజు వెంకటలక్ష్మణ రావు హైదరా బాదులో 1905లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను స్థాపించారు. ఆదిరాజు దానిలో సహాయకునిగా చేరారు. స్థానిక అననుకూల పరిస్థితుల వల్ల కొమర్రాజు విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను 1908లో బ్రిటీషాంధ్ర రాజధాని మద్రాసు (నేటిచెన్నై)లు తరలించిన తరుణంలో, లక్ష్మణరావు విజ్ఞప్తి మేరకు వీరభద్రరావు కూడా మండలిలో పనిచేయటానికి మద్రాసు వెళ్ళారు. 1914 లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాల హైదరాబాదుకు మారడంతో ఆదిరాజు వారు తిరిగి హైదరాబాదుకు చేరుకున్నారు. 1914లో హైదరాబాదుకు తిరిగివచ్చి మహబూబ్ కళాశాలలో తెలుగు ఆచార్యునిగా నియమితుడయ్యారు. ఆ తరువాత ఛాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలలోనూ, నారాయణ గూడలోని బాలికోన్నత పాఠశాలలోనూ తెలుగు పండితులుగా పనిచేశారు. మర్రి చెన్నారెడ్డి ఇతని శిష్యులలో ప్రముఖుడు. 1914 నుండి 1921 దాకా చాదర్‌ఘాట్ హైస్కూలులో ఆతర్వాత 1949 నుండి 1953 దాక నారాయణ గూడా బాలికోన్నత పాఠశాలలో పనిచేశారు. ఆ తర్వాత సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశానికి ప్రధాన సంగ్రాహకులుగా వ్యవహరించారు. 1921లో తెలంగాణ సాహితీ సాంస్కృతిక వికాసానికై ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించి నప్పుడు దానికి కార్యదర్శిగా ఆదిరాజు పనిచేశారు. ఆ సంస్థ తెలంగాణ లోని పలు చారిత్రక ప్రదేశాలు, శిలా శాసనాలు, తాళపత్ర గ్రంథాలు సేకరించి "తెలంగాణ శాసనాలు" పేరిట పెద్ద గ్రంథాన్ని ప్రచురించుటలో ఆదిరాజు కృషి అసమానమైనది. ఆదిరాజుకు బాగా పేరు తెచ్చిన గ్రంథాల్లో ప్రాచీనాంధ్ర నగరములు , మన తెలంగాణా అనేవి ప్రధానమైనవి.అలంపురం, ఆనెగొంది, కల్యాణి, కొండాపురం, కొలనుపాక, గోలకొండ,పానుగల్లు, ప్రతిష్ఠానం, బోనగిరి, రాచకొండ, వరంగల్లు, వేల్పుగొండ అనే ప్రసిద్ధ నగరాలకు సంబంధించిన పూర్వరాజుల, రాణుల, మంత్రుల, శిల్పుల, గాయకుల, కవుల జీవిత చారిత్రక విశేషాలతో పాటు భౌగోళిక, సాంఘిక ఆర్థిక మత విషయాలను, ఆ పట్టణాల పతన హేతువులను నిష్పక్షపాతంగా వివేచించి ఎన్నో అపూర్వ విషయాలను వెలుగులోనికి తెచ్చారు. నాణెములను గురించి, చరిత్ర పునర్నిర్మాణంలో వాటి పాత్ర గురించి వివరిస్తూ భారతదేశంలో అతి ప్రాచీన నాణేలు తొలిసారిగా తెలంగాణ ప్రాంతమైన కరీంనగర్ లో దొరికాయని, నాణేలు ముద్రించే టంకసాలలు సైతం తెలంగాణలో ఉండేవని ఒకటి కొండాపూర్‌లో, రెండవది కోయిలకొండలో ఉండేదని చారిత్రకాధారాలతో నిరూపించారు. ఆదిరాజు ఆనాడు పేర్కొన్న కొన్ని తాళపత్రగ్రంథాలు - శ్రీకృష్ణ శతానందీయం, తాలాంక నందినీ పరిణయం, దశరథరాజ నందినీ పరిణయం లాంటి కావ్యాలు పండిత పరిష్కృతాలయి వెలుగులోకి వచ్చాయి. తెలంగాణకు సంబంధించిన విభిన్న అంశాలను సత్య దృష్టితో పరిశీలిస్తూ వెలువరించిన గ్రంథం "మన తెలంగాణం". ఆదిరాజు వారికి బాగా పేరు తెచ్చిన మరో గ్రంథం "షితాబుఖాన్ లేక సీతాపతిరాజు" చరిత్ర. 68 గ్రీకు పురాణ దేవతలకు సంబంధించిన కథలను, హిందూ దేవతలతో పోల్చి బాలురకీ అర్థమయ్యే రీతిలో సులభ వ్యావహారిక శైలిలో "గ్రీకు పురాణ కథలు" పేరుతో ప్రచురించారు. విద్యార్థుల కోసం రఘునాథ నాయకుడు, మార్కోపోలో, మీరాబాయి, శ్రీహర్షుల సంక్షిప్త జీవిత చరిత్రలు ప్రచురించారు. జానపద సాహిత్యం, గ్రామనామాలు, వ్యక్తి చరిత్రలు, శాసనాలు, చరిత్రలు, దర్శనీయ స్థలాలు, సంస్కృతి సంబంధాలు, ఆచార వ్యవహారాలు, సామెతల జాతీయాల వివరణ, మహబూబునగర్, మెదక్, నల్లగొండ లాంటి వివిధ జిల్లాల స్వరూప స్వభావాల గురించిన వ్యాసాలు, వంటి ఎన్నో పరిశోధనాత్మక విశ్లేషణలు చేసారు. దక్కన్ రేడియోలో మొదటి సారి తెలుగులో ప్రసంగించిన వ్యక్తి ఆదిరాజు కావడం విశేషం. దాదాపు నూట యాభై రేడియో ప్రసంగాలు చేశారు. హైదరా బాదులో ఆ కాలంలో వెలసిన ప్రతీ సాహిత్య సాంస్కృతిక సంస్థకు వెన్నుదన్నుగా నిలిచిన ఆదిరాజు 1973 సెప్టెంబర్ 28న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు..

## విభేదించినపుడు 'సహనం' యుక్తం

సహృదయుల్లో కనిపించే ప్రధాన సుగుణాల్లో సహనశీలత ఒకటి. అహింసకు ప్రతిరూపం సహన గుణమే. ఇతరుల సంస్కృతి, వారసత్వం, జీవనసరళి, వైవిధ్యత, ఆచారవ్యవహారాలు, భావప్రకటన స్వేచ్ఛలను గౌరవించడం, విభేధాలను సానుకూలతతో అంగీకరించడం, ప్రశంసించడం మన నిత్య జీవన విధానం కావాలి. విభేధాల్లో సహితం సామరస్యత ప్రదర్శించడమే అసలైన సహనశీలతగా అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక వైవిధ్యభరిత ఆచారవ్యవహారాలు, సంస్కృతులు, భాషలు, పద్ధతులు, జాతులు, కళలు ఉన్నాయి. ఈ వైవిధ్యతలే మానవ జాతి ఎదుగుదలకు, అద్భుత ఆనందమయ అనుభవాలకు పునాదులు అవుతున్నాయి. భిన్నత్వంలో ఏకత్వ సాధన ద్వారా పరస్పర గౌరవం, సమాజాభివృద్ధి జరుగుతున్నాయి. ఇతరులు పాటించే ఆచారాలను, మత విశ్వాసాలను, కుల వారసత్వాలను గౌరవిస్తూ, సమన్వయ భావనలతో ముందుకు సాగడానికి సహనం అనే అద్భుత గుణం ఉపయుక్తం అవుతుంది. సహనశీల గుణం ద్వారా ఇతరుల మానవ హక్కులు, మౌళిక స్వేచ్ఛ పరిరక్షించబడతాయి. విశ్వ మానవాళి జీవన సరళి సహజంగానే వైవిధ్యభరితం, విలక్షణం. అయినప్పటికీ వారిని శాంతి సామరస్యాలతో కట్టి ఉంచేది దారమే సహన గుణ సంపద అని గమనించాలి. మానవ సమాజ ఏకీకరణకు, ప్రశాంత జీవన విధానాలు కొనసాగడానికి సహనం అనే గుణం ప్రధానమైనదని అంగీకరించిన ఐరాస 1995 ఏడాదిని "అంతర్జాతీయ సహన సంవత్సరం(ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం, దానికి కొనసాగింపుగా 1996 నుంచి ప్రతి ఏట 16 నవంబర్ రోజున "అంతర్జాతీయ సహన దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ టాలరెన్స్)"గా పాటించడం ఆనవాయితీగా మారింది. సహన భావన మన సంస్కృతి, వారసత్వం, ఆచారాల్లో దాగి ఉంది. అంతర్జాతీయ సహన దినం వేదికగా సహనశీలత ప్రాధాన్యాన్ని వివరించడం, అహింసాయుత ఆలోచనలను తట్టిలేపడం, ఓపికను ప్రదర్శించడం, సామాజిక సామరస్యతను పాటించడం, ఇతరుల అభిప్రాయాలు/జీవన విధానాలను గౌరవించడం, ప్రపంచ మానవాళిలో సోదర భావాన్ని జాగృత పరచడం, మానవ హక్కులను పరిరక్షించడం, సహనశీలత కేంద్రంగా చర్చలు/విద్యార్థులకు పోటీలు/సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం లాంటి పలు ఆలోచనలను కార్యరూపంలోకి తేవచ్చు. తీవ్రవాద ధోరిణులు, ఉగ్రవాద రక్తపాతాలు, మత ఘర్షనల మంటలు, కులాల కుమ్ములాటలు, మానవ హక్కుల హననాలు, యుద్ధాలు, సంస్కృతిక విభేదాలు, వేర్పాటువాద హింసలు, ప్రాంతీయ తత్వాలు కొనసాగుతూనే ఉన్నాయి.

# 35 సంవత్సరాల దైవ సేవకులకు స్టేట్ లెవెల్ లో గుర్తింపు





**అఖిల భారత బిషప్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో**
**నూతన బిషప్స్ లకు ఘన సన్మానం**

**కాకినాడ జిల్లా నవంబర్ 16(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడును తనకు తాను హెచ్చింపబడినవాడు తగ్గింపబడును. బైబుల్ గ్రంథంలో ఈ ఒక్క చిన్న వాక్యానికి కట్టుబడిన దైవజనులు రెవరెండ్ జార్జ్ మాస వారు కుమారులు. బిషప్ ఇమ్మానీలు మాస. బిస్సాప్ జాన్ మాస. బిషప్ దాసు మాస. 35 సంవత్సరములుగా దైవ సేవకులుగా తమ జీవితాలను దేవుని పరిచర్యకె అంకితం చేసిననారు. ఎన్నో సేవ కార్యక్రమాలు గిరిజన ప్రాంతాలలో బైబిల్ బోధన అందించారు అనాధలకు ఆదరణగా విద్యను అందించడం కష్టకాలంలో పేదలకు అండగా నిలవడం తూర్పుగోదావరి జిల్లాలో దేవుని బిడ్డలుగా నిలిచి ఈరోజు ఇంత గొప్ప స్థాయికి బిషప్ నామధేయాన్ని సొంతం చేసుకోవడానికి అర్హులుగా నిలిచి బిషప్ కాన్సీక్రేషన్ బిరుదు పొందుకున్నారు. అని అఖిల భారత బిషప్స్ కౌన్సిల్ యూనిటీ వారన్నారు ఈ సందర్భంగా నూతన బిస్సాప్స్ మాట్లాడుతూ మా చిన్నతనంలో మా తండ్రి అయిన స్వర్గీయులు జార్జ్ మాస రెవరెండ్ .దేవుని యొక్క పరిచర్యలో మాకు మా తండ్రి దైవజనులు ఎంతో కష్ట కాలంలో దేవుని యొక్క బోధనలు మాకు రాత్రి పగలు మాకు నేర్పించేవారు మా తండ్రి జాడలో మా యవ్వన కాలాన్ని వృధా కాకుండా దేవుని యొక్క పరిచర్యకే మా జీవితాలను అంకితంగా ఇవ్వాలని మాకు మేము గా తగ్గింపజేసుకుని దేవుని యొక్క వాక్యం మాకు ఆహారము గా మార్చుకుని మా చెంతన ఉన్న బైబులే మా కు ధైర్యంఅని ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా శ్రద్ధతో దైవభక్తితో ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికీ.ఆకలి కేకలు గొంతులో దాచుకుని.దేవుని యొక్క పరిచయ మా జీవిత ఆశయంగా మార్చుకుని మా తండ్రి అయినా రెవరెండ్ జార్జ్ మాస దేవుని యొక్క బోధనలు మేరకు మా జీవితాలను దేవునికు సేవకులుగా ఉండాలని చిన్నతనంలోనే అంకితం గా మార్చుకున్నాం. అదేవిధంగా మాతో నడిచే మా జీవిత భాగస్వాములు మమ్ములను ఎంతగానో నమ్మి దేవుని సేవకులాగా మాతో కలిసి జీవిస్తున్నారు మాకోసం ఆ దేవుని యొక్క కృపా కరుణ దయ మీ అందరి మనసుల్లో ఇంత గొప్ప స్థానాన్ని మాకు ఇచ్చినందుకు ఆ కరుణామయుడు దీవెనలు ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటాయని కోరుకుంటూ ఇంత గొప్ప అవకాశాన్ని మా కుటుంబాలకు ఇచ్చినందుకు. మా తోటి దైవజనులకు సంఘ సభ్యులకు మాకు తెలియకుండానే మేము చేసిన సేవలను ఎంతగానో గుర్తించి నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞత వందనాలు తెలియచేసుకుంటు నాం. అంటూ నూతన బిషప్ లు తమ జీవిత శైలిని ఎంతగానో వివరించారు అనంతరం కేక్ కట్ చేసి బిషప్ దైవ వజనులకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి తమ సంతోషాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు స్టేట్ దైవ సేవకులు మరియు డిస్టిక్ దైవ సేవకులు ఎంతోమంది అతిరథ మహా దైవ సేవకులు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# మైనార్టీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

**నిధులు విడుదల పట్ల హర్షం**

**ఏమ్మిగనూరు నవంబర్ 16(ప్రజా జ్యోతి):** ముస్లీం మైనార్టీ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ముస్లీంలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని జామియా మసీదు అధ్యక్షులు షాబీర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు హుసేన్ పీరా, టీడీపీ ముస్లిం నాయకులు ముల్లా కలీముల్లా, బందే నవాజ్, తురేగల్ నజీర్ ఆహమ్మద్, కేఎండి ఫరూక్, దాదా సాహెబ్, పార్టీ కౌన్సిలర్లు వహిద్, ఇషాక్, అమానుల్లాలు పేర్కొన్నారు. ఇమామ్, మౌజన్లకు వేతనాలకు నిధులు విడుదల చేయడం పట్ల స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వారు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఇమామ్లు, మౌజన్లకు ఇవ్వాల్సిన వేతనాలను వైసీపీ ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలల వేతనాలు పెండింగ్ పెట్టారు. కూటమీ ప్రభుత్వం వచ్చాకా ఆ మూడు నెలల జీతంతో పాటు 2024 జూలై, నుంచి డిసెంబర్ వరకు వేతనాల కోసం రూ.45 కోట్లను 2025 ఫిబ్రవరి లో విడదల చేశారు. ఇప్పుడు 2025 జనవరి నుంచి సెప్టెంబర వరక ఉన్న 9 నెలల వేతనాల కోసం మరో రూ.90 కోట్లు విడుదల చేశారని తెలిపారు. మైనార్టీ శాఖ మంత్రి కేఎండి. ఫరూక్, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డిలకు ఎమ్మిగనూరు మైనార్టీల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు బందే నవాజ్, సలీమ్, అబ్దుల్లా, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# పోడూరులో ప్రమాద బీమా లబ్ధి చెక్కు కుటుంబానికి అందజేత.

**పోడూరు, నవంబర్ 16,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ )** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు గ్రామానికి చెందిన పోడూరు వీరాస్వామి గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఆయన ఇండియన్ బ్యాంకులో ఖాతాదారుగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరి ప్రతి సంవత్సరం రూ.20 ప్రీమియం చెల్లిస్తూ వచ్చారు. ప్రమాదంలో మరణించిన అనంతరం, కుటుంబ సభ్యులు భీమా కోసం చేసిన క్లెయిమ్ ప్రకారం రూ.2 లక్షల ప్రమాద బీమా మొత్తం మంజూరైంది.ఈ బీమా చెక్కును గ్రామ ప్రముఖులు రుద్రరాజు రమేష్ రాజు చేతుల మీదుగా వీరాస్వామి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ రాజు మాట్లాడుతూ, ప్రజా ప్రయోజన పథకాలు ప్రతి కుటుంబానికి రక్షణ కవచాలంటూ, ఇలాంటి భీమా పథకాలలో తప్పనిసరిగా చేరాలని సూచించారు. ఆర్థిక భద్రత కోసం ఇవి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పోడూరు ఉపసర్పంచ్ జయరాం కృష్ణ మాట్లాడుతూ, పథకం అమలు మరియు అవగాహన కార్యక్రమాల్లో ఇండియన్ బ్యాంక్ పోడూరు బ్రాంచ్ మేనేజర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అభినందించారు. బ్యాంకు ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో నిర్వహించిన అవగాహన సమావేశాల్లో తాను కూడా పాల్గొన్నట్లు తెలిపారు. ప్రమాద బీమాలే కాకుండా కేంద్ర ప్రభుత్వ అటల్ పెన్షన్ యోజన లాంటి పథకాలలో కూడా ప్రజలు చేరాలని సూచించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ, 2015లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పిఎం ఎస్ బివై పథకం వివరాలను తెలియజేశారు. సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియంతో ప్రమాద మరణం లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినప్పుడు రూ.2 లక్షల వరకు భీమా రక్షణ లభిస్తుందని చెప్పారు. 1870 ఏళ్ల వయస్సు గల ఎవరైనా ఈ పథకానికి అర్హులు అని, ఆటో డెబిట్ విధానం ద్వారా ప్రీమియం సులభంగా చెల్లించవచ్చని వివరించారు. అవగాహన కార్యక్రమాల కారణంగా ఇప్పటికే అనేక మంది ఈ పథకంలో చేరారని, ఇంకా నమోదు చేయని వారు వెంటనే ప్రయోజనం పొందాలని సూచించారు. గత ఏడాది కాలంలో 11 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల భీమా మొత్తాన్ని బ్యాంకు అందజేసినట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంతు కాశి, మండల సమైక్య అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి, మండల డ్వాక్రా ఏపీఎం సుభాషిని, సీసీ విజయకుమారి, డ్వాక్రా యానిమేటర్లు, బ్యాంకు ఖాతాదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు, నవంబర్ 16 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండలం మదిరేపల్లె గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కారపురెడ్డి సంజీవరెడ్డి కుమారుని వివాహమునకు దువ్వూరు దేవాన్ష్ కళ్యాణమండపం నందు హాజరై వధూవరులను మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ దేవత జాతర వైభవంగా:

గ్రామ పెద్దల సమాలోచన



**గుడిబండ, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 16** గుడిబండ: మండలంలోని జమ్మలబండ పంచాయతీలో గ్రామ దేవత జాతర నిర్వహణపై గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు సమావేశమయ్యారు. ఐదు సంవత్సరాల విరామం తర్వాత జరగనున్న ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏడు గ్రామాల ప్రతినిధులు ముందుకొచ్చారు.సమావేశంలో దేవాలయాల పునరుద్ధరణ, శుభ్రత, అలంకరణ అంశాలపై విస్తృత చర్చ సాగింది. ఆలయాల అందాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా పెయింటర్‌ను నియమించాలని నిర్ణయించారు. భక్తుల రాకపోకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, భద్రతా చర్యలపై కూడా సమగ్ర చర్చ జరిగింది.ఏడు గ్రామాల పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, జాతర గ్రామ సంప్రదాయాల పునరుద్ధరణకు, ఐక్యతకు, భక్తి భావం పెంపొందించేందుకు వేదికవుతుందని పేర్కొన్నారు.గ్రామ పెద్దల చురుకైన భాగస్వామ్యంతో జాతర మరింత ఘనంగా సాగుతుందనే నమ్మకం గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది. దేవత ఆలయ అలంకరణకు అవసరమైన ఖర్చుల కోసం కొంతమంది పెద్దలు ముందుగానే నిధులు అందజేశారు.

## అన్నమయ్యా జిల్లా లో మాదిగల భూ సమస్యలపై సుడిగాలి పర్యటన చేసిన (యండిపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్




**అన్నమయ్య జిల్లా నవంబర్ 16 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా లో యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ పర్యటన మాదిగ గల భూమి సమస్యలు లపై తీవ్రఆగ్రహాం వ్యక్తము చేశారు రాష్ట్రలో అనుభవం ఉన్నభూములు లపై ఆదిపత్యకులాల వారు కబ్జాలకు పాల్పడిన వారి పై యండిపిఎస్ మాదిగ దళ పోరాట సమితిచాల ప్రత్యేక శ్రద్ధ తీసుకోని నా జాతి బిడ్డలకు అన్యాయం జరగకుండాచూస్తాను అని అన్నారు నిరుపేద కుటుంబలకు అండగా ఉంటాము అని ఏవ్వరు ఐనా మాదిగ జాతినీ ఇబ్బంది పెట్టాలి అని చూసిన సహించలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో యండిపిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సివి రమణ యండిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదులపల్లి కేశవ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక కుమార్. అన్నమయ్య జిల్లా యండిపిఎస్ జిల్లా కార్యదర్శి రామరాజు (ఎంపీటీసీ) యండిపిఎస్ లక్కిరెడ్డి పల్లి మండలం అధ్యక్షులు బాబు,యండిపిఎస్ రాయచోటి ఇంచార్జి బాలకృష్ణ యండిపిఎస్అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తవటం పల్లి కృష్ణా యండిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు




**రాజంపేట నవంబర్ 16 ప్రజా జ్యోతి** జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాజంపేట పట్టణ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు జాతీయ పత్రికా దినోత్సవాన్ని ఆర్ అండ్ బి అతిధి గృహంలో ఘనంగా నిర్వహించారు.ముందస్తుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండూరు రఘు రామరాజు మాట్లాడుతూ జాతీయ పత్రికా దినోత్సవం పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో చేసే పాత్రను గుర్తించే రోజు మాత్రమే కాదు, అది పత్రికల విజయాలు మరియు అవి ఎదుర్కొనే సవాళ్లపై చర్చించడానికి ఒక వేదిక అని అన్నారు. పత్రికల స్వేచ్ఛను, నిజాయితీని మరియు సమర్థతను పట్ల ఉన్న బాధ్యతను అన్ని విభాగాల కంటే అత్యంత శక్తి గల వృత్తి ఎంతటి వ్యక్తి నైనా ప్రశ్నించే వృత్తి సమాజంలో ఒక జర్నలిస్ట్ మాత్రమే ఉంది అని కొనియాడారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధగా పనిచేస్తున్న పాత్రికేయల కృషి వెలకట్టలేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కళాంజలి అప్పారావు , మలిశెట్టి సుబ్బనర్సింహులు , గుండ్రాతి విజయ్ కుమార్, రవి చంద్ర ప్రసాద్, వెంకటరెడ్డి , అశోక్ రెడ్డి , రాయల్ రమణ, శ్రీధర్, అనిల్ , కళ్యాణ్ , కూరాకు శీను , నాగేంద్ర , ఓబులేసు, సురేష్, నాగేంద్ర ప్రసాద్, శ్రీహరి , కార్తీక్ , దుర్గయ్య,గుగ్గిళ ప్రసాద్, సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం వైఎస్ఆర్ సీపీ కార్యాలయం పై దాడి అనైతికం

**భయపెట్టి రాజకీయాలు చేసుకోవడం చేయాలనుకోవడం మూర?త్వం**
**ఉడత ఊపులకు వైఎస్ఆర్సిపి నాయకులు భయపడరు**
**వైయస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**



**అన్నమయ్య జిల్లా నవంబర్ 16 ప్రజా జ్యోతి** హిందుపూరం వైఎస్ఆర్ సిపి కార్యాలయంపై దాడి కి నైతిక భాద్యత నందమూరి బాలకృష్ణదే.వైఎస్ఆర్ సిపి నాయకుల, కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలను కోవడం మూర?త్వం. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ రాయచోటిలో మీడియాతో మాట్లాడుతూ నాడు ఎన్టీ రామారావు విలువలతో కూడిన రాజకీయం చేశారు నేడు చంద్రబాబు నాయుడు కుళ్లు కుతంత్రాలు తప్పుడు కేసులు తప్పుడు విధానాలు చేయ అభివృద్ధి చేశానని చెప్పుకుంటూ న్నారు. ప్రజలను భయపెడుతూ రాజకీయాలు చేయాలను కోవడం చాలా దారుణం ఇటువంటి కార్యక్రమాల్ని.ప్రజలు ఎవరు హర్షించరు ఎందుకంటే రాజకీయాలు నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి ప్రతిపక్ష పార్టీని భయపెట్టి రాజకీయాలు చేసుకోవాలనుకోవడం మూర?త్వం ఇటువంటి కార్యక్రమాలు వల్ల ప్రజలు సమర్థిస్తారు అనుకోవడం మూర?త్వం ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని గమనిస్తూనే ఉన్నారు వీటన్నిటికీ కూడా సమాధానం చెప్పే రోజు వస్తుంది. 1993లో తమిళనాడులో అన్న డిఎంకె పార్టీకి 11 స్థానాలు వచ్చాయి అప్పట్లో తమిళనాడులో అన్నడీఎంకే పార్టీ పని అయిపోయినది అనుకున్నారు మళ్ళీ 1998లో ఎలక్షన్ జరిగితే ప్రభంజనంతో అత్యధిక మెజార్టీతో గెలుపొందింది అప్పుడు డిఎంకె పార్టీకి ఏడు స్థానాలు వచ్చాయి. ఇటువంటివి పక్క రాష్ట్రాల్లో తమిళనాడులో డీఎంకే పార్టీకి జరిగినది. రేపు మన రాష్ట్రంలో జరుగుతుంది తెలుగుదేశం పార్టీ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఇటువంటి అరాచక పాలన చేయటం వల్ల మట్టి కొట్టుకుపోయే రోజులు వస్తాయి అప్పుడు ఆ రోజు ఎందుకురా మేము అన్ని పాపం పనులు చేశామని ఆలోచించే రోజు తెలుగుదేశం నాయకులకు గుర్తుకు వస్తాయి. రాజకీయం అనేది బాధ్యతారహితంగా ప్రజలను మెప్పించే రకంగా పరిపాలన సాగాలి ప్రజలను ప్రతిపక్షాలను భయపెట్టి రాజకీయం చేయాలనుకోవడం అది మూర?త్వం.రేపు ప్రజలు ఓటుతో సమాధానం చెబుతారు నోటితో ఈరోజు మీకు సమాధానం చెప్పలేకపోయి ఉండొచ్చు. కూటమి నాయకులు ఇకనైనా గమనించి దౌర్జన్యాలకు పాల్పడకుండా నైతికత విలువలతో కూడుకున్న రాజకీయం చేయాలని హెచ్చరి స్తున్నాం. లేకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేధావులు సంఘం అధ్యక్షులు రవీంద్ర యాదవ్. రాష్ట్ర టెన్ ఇండియన్ ప్రధాన కార్యదర్శి సంజీవయ్య. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి నవాజ్ (క్రిష్). కో ఆప్షన్ నెంబర్ హజ్రత్ జూబేర్. పాల్గొన్నారు..

# ఇమామ్లు, మౌజన్ల కోసం రూ. 90 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిడిపి మండల కన్వీనర్ కాసింవలి**




**నందవరం నవంబర్ 16(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల టిడిపి కన్వీనర్ కాసింవలి మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఇమామ్లు మరియు మౌజన్లకు గౌరవ వేతనాల చెల్లింపునకు రూ. 90 కోట్లు విడుదల చేసింది. నాగలదిన్నె గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగిందని ఈ నిధులతో 2024 ఏప్రిల్ నుండి జూన్ వరకు, అలాగే 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు చెల్లించనున్నారు.ప్రభుత్వం నిర్ణయం ప్రకారం, ప్రతి ఇమామ్కు నెలకు రూ. 10,000 మరియు ప్రతి మౌజన్కు నెలకు రూ. 5,000 చొప్పున వేతనం అందజేయనున్నారు.ఈ చర్యతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వందలాది మసీదుల్లో సేవలు అందించే మతపెద్దలు ఆర్థికంగా కొంత ఊరట పొందనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఇమామ్లు, మౌజన్లు ముస్లిం సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా ఉన్నారని, వారి సేవలకు గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నిధుల విడుదలతో ప్రభుత్వ సంక్షేమ దృక్పథం మరోసారి ప్రతిబింబించిందని అన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, ముఖ్యంగా విద్య, ఉపాధి, మతపరమైన సదుపాయాల విస్తరణలో ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జబ్బర్.మునఫ్ షబ్బీర్ సలీం మైనార్టీ మున్నావ్ చాంద్. మరియు మసీద్ పెద్దలు పాల్గొన్నారు.

# తెదేపా చేస్తే న్యాయం వైసిపి చేస్తే దుర్వినియోగమా

**– మాజీ ఎమ్మెల్యే రాచమల్లు**

**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పనిచేసే దాదాపు 43 మంది అధికారులకు వచ్చిన నోటీసులు వారు అవినీతి చేశారని కాదని, కేవలం వారు నిబంధనలు ఉల్లంఘించినందుకే అని వివరించారు. దీనిపై వారు 15 రోజులలో ఉన్నతాధికారులకు వివరణ ఇస్తారని, ఆ తర్వాత కూడా ఉన్నతాధికారులు సంతృప్తి చెందని తరుణంలో విచారణ జరుగుతుందని, వారు తప్పు చేశారని తేలితే కేవలం వారికి 1 లేదా 2 ఇంక్రిమెంట్లు మాత్రమే తొలగిస్తారని, ఆ తర్వాత వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని వివరించారు. ఒకవేళ తమ పాలనలో అవినీతి జరిగి వుంటే 1180 పనులపై ఎమ్మెల్యే విజిలెన్స్ విచారణ చేయించిన తర్వాత కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. తాను రాజన్న క్యాంటీన్ పేరిట పేదలకు అన్నదానం చేసేందుకు నెలకు 10000 రూపాయల బాడుగతో లీజుకు తీసుకుంటే తప్పని చెపుతున్న టిడిపి వారు టిడిపి కార్యాలయాలకు 1 రూపాయకే విలువైన స్థలాన్ని 99 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం సబబేనా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఎమ్మెల్యే వరద అవినీతి తాను 100 సార్లు నిరూపించానని, వారి ప్రక్కన నిత్యం వుండే ఇ.వి. సుధాకర్ రెడ్డి విషయంలో వారు చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఇక టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి 1ల1 వ్యాపారమని ఎందరో ఆర్యవైశ్యుల



ద్వారా అప్పులు తీసుకుని దాదాపు 20 సంవత్సరాల నుండి ఇబ్బంది పెట్టడం వాస్తవం కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలి.

**పాలకొల్లు.ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 16.** విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని ఇందువలన మానసిక వికాసం పెంపొందటమే కాకుండా అన్ని అంశాల పైన అవగాహన కలుగుతుందని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. జిన్నూరు శాఖా గ్రంథాలయం లో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక విద్యార్థులకు ఆదివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. రాయకుదురు జెడ్ పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాస్ ఉపాధ్యాయులు జిఏ నరసింహారాజు నిర్వహించారు. తొలుత గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్ ల చిత్ర పటములకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ పెనుమత్స సూర్యనారాయణ రాజు కమిటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్విజ్ పోటీల అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను స్థానిక ఐడియల్ స్కూల్ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఉపాధ్యక్షులు బి కృష్ణ సీఆర్పీ భారతి బందారు వెంకటరమణ ఉపాధ్యాయులు గ్రంథాలయ సహాయ కార్యదర్శి ఆచంట సాయిరాం గ్రంథ పాలకురాలు




బత్తుల జోగారత్నం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న- వైఎస్ఆర్సిపి నాయకులు విరుపాక్షి రెడ్డి



**నందవరం నవంబర్ 16(ప్రజా జ్యోతి ):** మండలంలోని ముగతి గ్రామంలో బొంబాయి దాదాపీర్ నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి ,ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్, పట్టణ 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాసుల రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, తారక రాముడు, బందే, శేఖర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని సత్కరించిన సొసైటీ అధ్యక్షులు వేదవ్యాస శాస్త్రి.



**పెనుగొండ నవంబర్ 16 ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి, ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తో కలిసి మార్టేరు ప్రధాన రహదారి కూడలిలో ఏర్పాటు చేసినటువంటి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడా నరసింహారెడ్డి,విగ్రహావిష్కరణలోనూ, ఉభయగోదావరి జిల్లాల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరిగిన రెడ్డి కార్తిక మాస వనసామారాధన కార్యక్రమంలో,తదనంతరం ఆచంట ఏఎంసీ వద్ద ధాన్యాలు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, అదే ఆచంట గ్రామం వంగ తాళచెరువు రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనూ పాల్గొని తదనంతరం పితాని సత్యనారాయణతో కలిసి మంత్రి బీసీ జనార్ధన రెడ్డి పితాని స్వగృహానికి చేరుకున్నారు. ఇది ఇలా ఉండగా పెనుగొండ సొసైటీ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పితాని సత్యనారాయణ శిష్యుడు అయినటువంటి నక్క వేదవ్యాస శాస్త్రి మంత్రి బీసీ జనార్ధన రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుస్సాలుగా కప్పి ఘనంగా సత్కరించారు. దీనితో మంత్రి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు విశ్వసనీ సమాచారం.

## గవర్నర్ నజీర్‌కు బాపట్లలో ఆత్మీయ స్వాగతం



**బాపట్ల నవంబర్ 16 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల జిల్లాలో ఒక రోజు పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదివారం పాండురంగపురంఒడరేవు ప్రాంతంలోని సూర్యలంక గోల్డెన్ సాండ్స్ 5 స్టార్ హొటల్‌కు చేరుకున్నారు. గవర్నర్ ని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్, జాయింట్ కలెక్టర్ భావన పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, ఆర్డీఓ గ్లోరియా, డీఎస్పీ రామాంజనేయులు, తహసీల్దార్లు షేక్ సలీమ, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన మహోత్సవం



**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి కార్తీక మహోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష బిల్వార్చన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన బిల్వ పత్రాలతో స్వామి వారిని పూజించారు. ఈ కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడంతో పాటు అన్నప్రసాద సేవను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నిర్వహించారు.

# జిడిఎస్ ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి

రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకట్రా మిరెడ్డి

**రాయచోటి నవంబర్ 16 ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా తపాల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల (జిడిఎస్ ) సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామని భారతీయ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకట్రామిరెడ్డి భరోసా ఇచ్చారు బాపట్ల జిల్లా సూర్య లంక లో ఆదివారం కార్తీకమాసం సందర్భంగా డిఎల్ కాంతారావు అధ్యక్షతన పోస్టల్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తపాలా శాఖ గ్రామీణ తపాల ఉద్యోగులపై టార్గెట్ల పేరుతో జీడియస్ ల ను వేధించడం మానుకోవాలన్నారు గ్రామీణ తపాలా ఉద్యోగులు తపాలా శాఖ ఆర్థిక అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్నారని పేరుకే నాలుగైదు గంటలు చేసేది మాత్రం ఎనిమిది గంటలు పై మాట అన్నారు కేంద్ర రాష్ట్రాల సంక్షేమ పథకాలు ప్రజలకు గ్రామీణ తపాలా ఉద్యోగులు అందిస్తున్నారని అలాగే చిన్న మొత్తాల పొదుపు లు గ్రామీణ తపాలా జీవిత భీమా తపాలా జీవిత బీమా ముఖ్యంగా భారత ప్రధాన నరేంద్ర మోడీ మానస పత్రిక అయినా సుకన్య సమృద్ధి యోజన అలాంటి పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ జిడిఎస్ లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు సమావేశంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా అధ్యక్షుడుఈ చంద్రశేఖర్



మాట్లాడుతూ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిడిఎస్ లను ఎనిమిదో వేతన సంఘంలోకి చేర్చడానికి ఉమ్మరంగా ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు సమావేశంలో డిఎల్ కాంతారావు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం సభ్యులతో అభివృద్ధి చెందుతుందన్నారు సమావేశం లో 3 సర్కిల్ కార్యదర్శి వెంకయ్య డివిజనల్ అధ్యక్షుడు పవన్ కుమార్ డివిజనల్ కార్యదర్శి అయేషా ప్రసంగించారు ఈ కార్యక్రమానికి పోస్టల్ జేడీఎస్ లు భారీగా హాజరయ్యారు.

# ఘనంగా పద్మభూషణ్ బి.ఎన్. రెడ్డి 126 వ జయంతి వేడుకలు

అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, నవంబర్ 16 ( ప్రజా జ్యోతి న్యూస్)** దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత తొలి దక్షిణ భారతీయులు, పద్మభూషణ్ పుష్కార గ్రహీత డాక్టర్ బి.యన్.రెడ్డి ( బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి)126 వ జయంతి వేడుకలను అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరులో డాక్టర్ బి.ఎన్.రెడ్డి 126వ జయంతిని పురస్కరించుకుని అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బి.యన్.రెడ్డి 1908వ సంవత్సరం నవంబర్ 16 వ తేదీన వైయస్సార్ కడప జిల్లా పులివెందుల తాలూకా కొత్తపల్లి గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారన్నారు. తన తండ్రి వ్యాపారం చేస్తూ మద్రాసులో ఉండగా మద్రాసులో పెరిగిన బి.ఎన్.రెడ్డి చదువుకునే రోజుల్లోనే నాటకాలలో వేషాలు వేసే వారు.వరవిక్రయం నాటకంలో ఆయన ప్రతిభను ప్రత్యక్షంగా చూసిన మహాత్మా గాంధీ ఆయనను ప్రత్యేకంగా ప్రశంసించారు. కలకత్తా వెళ్లి శాంతినికేతన్ లో కొంత కాలం గడిపారు.అక్కడ అయన లలిత కళల పట్ల విశేషంగా ఆకర్షితులయ్యారని తెలిపారు. బెంగాలీలో సీత అనే సినిమా చూశాక సినిమాలు తీయాలని తనకు కోరిక కలిగిందని బి.యన్.రెడ్డి చెప్తుండేవాడు అని అన్నారు. ఆయన మొదటి నుండి చివరి వరకు విలువల పట్ల



తనకున్న నిబద్ధతను వీడలేదు. బి.ఎన్.రెడ్డి సినీ పరిశ్రమలో నిర్మాతగా ఎన్నో సినిమాలు తీసి మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన 1941 లో తీసిన దేవత సినిమా దక్షిణ భారతదేశ మంతటా సంచలం సృష్టించింది. ఇలా ఎన్నో సినిమాలు తీశారన్నారు. దాదా ఫాల్కే అవార్డు పొందిన దక్షిణ భారతదేశంలో మొదటి వ్యక్తి బియన్ రెడ్డిఅని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అలాంటి మహానుభావుని జయంతిని మనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం నాయకులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , బండి మల్లేశ్వర్ రెడ్డి , బుసా రమణారెడ్డి,జొన్నవరం యంగమాంబ రెడ్డి , జొన్నవరం పోతుల వీరారెడ్డి , ముడుమాల మల్లేశ్వర రెడ్డి , కోరా శివరామిరెడ్డి, కోరా రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయిలో ఎర్రగుంట్ల విద్యార్థి విద్యార్థినీలు క్రీడా ప్రతిభ

**శిరివెళ్ల నవంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** ఎస్ జి ఎఫ్ గేమ్ స్టేట్లో లెవెల్స్ జెడ్పిహెచ్ఎస్ ఎర్రగుంట్ల విద్యార్థులు బాక్సింగ్ నందు అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో 4 గర్ల్స్ 2 బాయ్స్ ఉమ్మడి కర్నూలు జిల్లా సెలెక్ట్ అయ్యారు అందులో రాష్ట్ర స్థాయిలో అండర్ 17, గర్ల్స్ విభాగంలో ఇద్దరూ 2 కంస్య పథకం సాధించారు మరియు, కూరష్ గేమ్ నందు అండర్ 14 గర్ల్స్ లో 6 మంది అండర్ 14 బాయ్స్ లో 8 మంది అండర్ 17 లో గర్ల్స్ లో 8 మంద అండర్ 17 బాయ్స్ లో 6 మంది ఉమ్మడి కర్నూలు జిల్లాలో సెలెక్ట్ కాగా అందులో మెడల్స్ సాధించిన విద్యార్థులు అండర్ 14 గర్ల్స్ విభాగంలో 1 రజితం 2 రెండు కాంస్య పథకాలు సాధించారు. అండర్ 14 బాయ్స్ లో 1 స్వర్ణ పథకం 1 రజిత పథకం 4 కంస్య పథకాలు సాధించారు మరియు అండర్ 17 గర్ల్స్ లో ఒకరు రజిత పథకం 3 కాస్య పథకాలు మరియు అండర్ 17 బాయ్స్ లో రజిత పథకాలు 2 కాంస్య పథకాలు 2 సాధించడం జరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లా నందు రెజ్లింగ్ పోటీలో అండర్ 14 బాయ్స్ 4 అండర్ 14 గర్ల్స్ 6 మంది అండర్ 17 గర్ల్స్ లో 2 అండర్ 17 బాయ్స్ లో 1 సెలెక్ట్ అయ్యారు. ఎస్ జి ఎఫ్ స్టేట్ లెవెల్ జెడ్ పి హెచ్ ఎస్ ఎర్రగుంట్ల, సిరివెళ్ల మండలం విద్యార్థులు ఉమ్మడి కర్నూలు జిల్లాలో 47 మంది విద్యార్థులు సెలెక్ట్ కాగా అందులో స్టేట్ లెవెల్ లో మెడల్ సాధించిన విద్యార్థులు 1 స్వర్ణ పథకము 5 రజితం పథకాలు 13 కంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా నంద్యాలలో డీఈవో శ్రీ జనార్దన్ రెడ్డి బాలికల దినోత్సవం సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్, ధోన్ డిప్యూటీ డిఇఓ వెంకటరామిరెడ్డి , సిరివెళ్ల ఎంఈఓ - 2 నాగార్జున రెడ్డి మరియు ఎర్రగుంట్ల



హెచ్.ఎం. ఎల్. విజయ్ కుమార్ మరియు రాజశేఖర్, గురువయ్య, రమేష్, మహేశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు విజయమని మేడం గారు మరియు ఎన్. వి.సురేష్ పాల్గొనడం జరిగింది.

# యు సి ఐ ఎల్ లో ద్వితీయ వార్షిక భద్రతా వారోత్సవాలు

**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్** కడప జిల్లా యురేనియం కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తుమ్మల పల్లె మైన్స్ లో ద్వితీయ వార్షిక భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా నెల్లూరు రీజన్ గనుల భద్రత పర్యవేక్షణ అధికారి డీ .కిషోర్ కుమార్, యు సి ఎల్ డైరెక్టర్ టెక్నికల్ మనోజ్ కుమార్, ఎస్ఎంఎస్ ఐ ఎల్ డైరెక్టర్, కే,ఆర్ రావు, అలాగే యు సి ఐ ఎల్ ఐ ఎస్ ఓ హెడ్ డాక్టర్ కేకే రావు,జనరల్ మేనేజర్ మిల్ సుమన్ సర్కార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు,సేఫ్టీ పథాకం ఎగురవేసి భద్రత ప్రతిజ్ఞ చేయించారు,తర్వాత జ్యోతిప్రజ్వలన చేసి గనుల లో పాటించవలసిన భద్రత నియమాలను వివరించి ఇక్కడ అమలు పరచాలని తెలియజేశారు,భూగర్భ గని నుంచి బయటికి వచ్చే ఖనిజం కంటే సురక్షితంగా బయటికి వచ్చే కార్మికుడు ముఖ్యమని,వివిధ మోడల్స్,సేఫ్టీ డ్రామా,సేఫ్టీ సాంగ్స్,ఫస్ట్ ఎయిడ్ ల లో విజేతలకు బహుమతులు మరియు పని ప్రదేశాలని పరిశీలించి వివిధ రకాల విభాగాల లో విజేతలకు జ్ఞాపకాల నీ అందచేశారు,ఈ కార్యక్రమం మైన్స్ ఏజెంట్ కిషోర్ కుమార్ భగత్ గారు,మైన్స్ మేనేజర్ బాధవత్ శ్రీను,సేఫ్టీ ఆఫీసర్ మోహన్ రెడ్డి నిర్వహించారు.ఇలాంటి వార్షికోత్సవం ప్రతి ఇయర్ ఘనంగా నిర్వహిస్తామని భద్రతే ధ్యేయం గా పనిచేస్తామని చెప్పారు,ఈ కార్యక్రమం లో పి కె నాయక్,కోటేశ్వర రావు,విజయ్ కుమార్,గౌతం కొల్లూరు, వాసు దేవ రెడ్డి,ఎస్ . ఎం.స్.జనరల్ మేనేజర్ జి . స్.రావు గారు మరియు యు సి ఐ ల్ , ఎస్ ఎం స్ అధికారులు,




సిబ్బంది పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా భద్రావతి దేవి సమేత భావనాఋషి స్వామి కళ్యాణం

పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు

రాత్రికి కన్నుల పండువగా స్వామి వారి గ్రామోత్సవం



**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పద్మశాలీయుల కుల దైవమైన శ్రీ భావనాఋషి స్వామి వారికి కార్తీక మాస చివరి శని, ఆదివారాల్లో విశేషంగా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అంగరంగ వైభవంగా భావనారాయణ స్వామి భద్రావతి దేవి కళ్యాణం నిర్వహించారు. పట్టణం లోని రామేశ్వరం, శ్రీరామనగర్ ప్రాంతాల్లో వున్న స్వామి వారి ఆలయాలు ఈ వేడుకకు వేదికయ్యాయి. ముందుగా ఉదయం ఆలయ మూలవిరాట్టులను పట్టు వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేక పుష్పాలంకరణ, పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఎదురుకోళ్ల మహోత్సవంతో కళ్యాణోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు ఈ కళ్యాణం తిలకించారు. కళ్యాణం అనంతరం ఇరు ఆలయాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు అన్నప్రసాద సేవ నిర్వహించారు.

**అలరించిన భద్రావతి దేవి భావనారాయణ స్వామి గ్రామోత్సవం**

కాగా రాత్రి శ్రీరామనగర్ ఆలయం పరిసర ప్రాంతాలైన శ్రీరామనగర్, హనుమాన్ నగర్, మహేంద్ర నగర్, గీతాశ్రమం వీధి తదితర ప్రాంతాల్లో, అదేవిధంగా రామేశ్వరం ఆలయం పరిధిలోని రామేశ్వరం పురవీధులలో మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య స్వామి వారి గ్రామోత్సవం సాగింది. భక్తులు పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి తమను చల్లగా కాపాడాలని వేడుకున్నారు.

## ఘనంగా రామోజీరావు జన్మదిన వేడుకలు

**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం లో ఆదివారం సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో రామోజీరావు 88వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత ఈ కార్యక్రమాన్ని



ఉద్దేశించి సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రామోజీ రావు ఈనాడు దినపత్రిక స్థాపించి ఒకవైపు అక్షరాలను ఆయుధాలుగా మలిచి సంఘవిద్రోహులైన నాయకులు, అధికారులపై తూటాల వర్షం కురిపించారు.మరోవైపు తెలుగుభాషకు, కళాకారులకు ఉన్నతస్థానాన్నిచ్చారు. సినిమా రంగంలో ప్రవేశించి ప్రపంచంలోనే అతిపెద్ద రామోజీ ఫిలిం సిటీని నిర్మించి దానికి గిన్నిస్ బుక్ లో స్థానం కల్పించారు. ఎంత ఎదిగినా ఒదిగి నిరాడంబరంగా ఉండే వారు. మన రాష్ట్రంలో 40సంవత్సరాలుగా గ్రేడు -2 పనిచేస్తున్న తెలుగు , హిందీ, ఉర్దూ,కన్నడ, సంస్కృతం భాషోపాధ్యాయుల ఉన్నతీకరణకు సహకరించిన భాషా ప్రేమికుడని కొనియాడా రు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం నాయకులు కొండయ్య, సాయికుమార్, గంగాధర్, ప్రసాద్, సుధాకర్, సుబ్బారెడ్డి, అధ్యాపకులు కూరపాటి శ్రీనివాసుల రెడ్డి, రామోజీ అభిమానులు సూరీ, షేక్షావల్లి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గంజాయి, అసాంఘిక కార్యకలాపాల, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కడప నగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో నిఘా ఉంచేలా చర్యలు చేపట్టారు. కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో ఎస్.ఐ అమర్ నాథ్ రెడ్డి స్పెషల్ పార్టీ సిబ్బంది తో కలిసి ఆయా ప్రాంతాలను జల్లెడ పట్టారు. అనుమానస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడం తో పాటు గంజాయి ని సేవించే వారిని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. శనివారం నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, పాత బస్సు స్టాండ్ వెనక ప్రాంతం, పరిసరాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానాస్పదంగా సంచరించే వారిని గుర్తించే చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా విచారిస్తున్నారు. స్పెషల్ పార్టీ సిబ్బంది, డ్రోన్ ఆపరేటర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అఖిల ప్రియ



**రుద్రవరం నవంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పత్తి సత్యనారాయణ కుమారుడి వివాహం కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# వైభవంగా ఆనంద ఆశ్రమంలో హిందూ ధార్మిక మహా సమ్మేళనం

- వివిధ ఆశ్రమాల నుండి కదలివచ్చిన పీఠాధిపతులు
- వేకువజాము నుండి ప్రత్యేక పూజలు , హెూమాలు
- జన సందోహంతో కళకళలాడిన ప్రాంగణం
- ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద ఆధ్వర్యంలో కన్నులపండువగా జరిగిన కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు
- హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- రామ నామం ప్రతీ ఒక్కరి మదిలో కొలువై ఉండాలి : స్వామి శ్రీనివాసా నంద
- మానవ జన్మ ఎంతో పవిత్రమైన జన్మ
- ప్రతీ ఒక్కరూ మానవ జన్మను సార్థకం చేసుకోవాలి : చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట రావు







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) గ్రామంలో ఆనంద ఆశ్రమం 20 వ వార్షికోత్సవం సందర్భంగా ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు ,ఆనంద ఆశ్రమ వ్యవస్థాపకులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక మహా సమ్మేళనం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు , వివిధ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు పాల్గొన్నారు. ముందుగా ఆనంద ఆశ్రమ సమీపంలో వెలసియున్న శ్రీ ఉమారామలింగ స్పటికలింగేశ్వరుని దర్శనం చేసుకుని , మహా సమ్మేళనం లో పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు శాలువాతో ఘనంగా సత్కరించి స్వామి శ్రీనివాసా నంద , ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.జనసందోహంతో ఆ ప్రాంగణం అంతా కిటకిటలాడింది. ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ,పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ ప్రత్యేకంగా సిబ్బందితో పర్యవేక్షించారు. శ్రీ ఉమా రామలింగ స్పటిక లింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు బాల సుబ్రమణ్య శర్మ,రాజేష్ శర్మ వేద పండితుల వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు,హెూమాలు నిర్వహించారు. . ఈ సందర్భంగా చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట రావు మాట్లాడుతూ మానవ జన్మ ఎంతో పవిత్రమైన జన్మ అని పేర్కొన్నారు. ఇతర జీవ రాశుల కన్నా మానవునికి ఆలోచన్నా్నం ఎక్కువ అని ,దీని ద్వారా మంచి చెడులను విశ్లేషించుకుని ప్రతీ ఒక్కరూ మానవ జన్మను సార్థకం చేసుకోవాలన్నారు. సుందరాకాండ లో పెద్ద ,చిన్న , పేద ,ధనిక అనే భేద భావం లేదని ఎవరి కర్తవ్యాన్ని వారు నిర్వర్తిస్తూ మానవ జన్మలో మన పాత్రను పోషించుకోవాలన్నారు. అనంతరం ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ గౌరవిస్తూ,హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీరాముడు ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకం అని , రామ నామం అందరి మదిలో కొలువై ఉండాలన్నారు. రామాయణం పై అవగాహన కలిగి ఉండి,రాముని వ్యక్తిత్వాన్ని ప్రతీ ఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. మహెూన్నతమైన సంస్కృతి , సాంప్రదాయాలను ,మానవనీయ విలువలను పరిష్కరించుకోవడమే ద్యేయంగా ,మరింత శక్తివంతమైన సమైఖ్య , సామరస్యతా భావంతో నిండిన హిందూ సమాజమును మన భవిష్యత్ తరాలకు అందించే దిశగా ప్రతీ హిందువు కృషి చేయాలని కోరారు. అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ( ఎన్.ఈ.ఆర్ ) , నరసన్న పేట ఎమ్మెల్యే బొగ్గు రమణ మూర్తి , హైదరాబాద్ ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు శ్రీ యోగేశ్వర ప్రభోజీ, స్వామీజీలు ,పీఠాధిపతులు ,వివిధ ధార్మిక సంస్థల నాయకులు ,హిందూ బంధువులు , ప్రజలు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య విశ్వ బ్రాహ్మణ కార్తీక వనభోజన మహెూత్సవం

- ప్రాంగణం వద్ద వెల్లివిరిసిన ఆధ్యాత్మికత ,ఆత్మీయత
- ఆట పాటలతో ఆనందంగా జరిగిన కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ
- ఘనంగా సన్మానించిన కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ సమీపంలో గల తోటలో కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం పొందూరు ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశ్వ బ్రాహ్మణుల కార్తీక వన భోజన మహెూత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కాకినాడ రాజారావు ఆచారి , గిడిజాల తవుడు ఆచారి,చిప్పాడ నాగేశ్వర రావు ఆచారి పర్యవేక్షణలో కంచి కామాక్షి ఆలయ కమిటీ సెక్రటరీ సింహాద్రి ఈశ్వర రావు ( చంటి ) ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ,పొందూరు ఆలయ కమిటీ సభ్యులు విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఓ వైపు ఆద్యాత్మిక వాతావరణం , మరో వైపు ఆహ్లాదకరమైన సామూహిక వాతావరణం మధ్య చిన్న ,పెద్ద అనే తేడా లేకుండా ఆట పాటలతో ఆనందంగా గడిపారు. వివిధ సాంస్కృతిక , వినోద కార్యక్రమాలను నిర్వహించి , అందరూ కలిసి వన భోజనం చేశారు.

# అడ్డదిడ్డంగా కల్వర్టు నిర్మాణం పనులు.

**రుద్రవరం నవంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** రాకపోకలకు ఇబ్బందులు. రుద్రవరం మండలంలోని ఆర్ కొత్తూరు గ్రామ సమీపంలో కల్వర్టు నిర్మాణం పనులు అడ్డదిడ్డంగా చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కల్వర్టు నిర్మాణ సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షణలో పనులు జరగాల్సి ఉంది. అయితే అధికారులు లేకపోయినా సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణం పనులను చేపట్టారు. కల్వర్టు నిర్మాణం పూర్తయిన వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కల్వర్టు దగ్గర ఎత్తుతగ్గులు లేకుండా రోడ్డును సదను చేయాల్సి ఉంది. అయితే కాంట్రాక్టర్లు కల్వర్టు నిర్మాణ పనులు పూర్తిచేసి సదను చేయకుండా అలాగే వదిలి వేయడంతో మట్టి ఎత్తుగా ఉండడంతో వాహనాల కింద తగిలి కార్లు దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కల్వర్టు దగ్గర లెవెల్ చేసి వాహనాలు దెబ్బ తినకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



## కార్తీక మాసం సందర్భంగా అమ్మవార్లకు జ్యోతులు



**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కార్తీక మాసం జ్యోతుల మహెూత్సవం సందర్భంగా స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాల చౌడేశ్వరి దేవస్థానం,వసంతపేట చౌడేశ్వరి దేవస్థానాల నందు అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. రామేశ్వరం శ్రీ భద్రావతి భావన్నారాయణ స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,ఇవి సుధాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,అమర్ నాథ్ సింగ్,కె.సి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి,కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేశేపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డు పెద్దగుంత దగ్గర యం.పి.పి స్కూల్,పెద్దమ్మ తల్లి దేవస్థానము నందు నిరుపేదలకు కేశేపల్లి పరమేశ్ (తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి),కేశేపల్లి నాగరాజు గారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అనేకమంది పేదలు వైద్య సలహాలు తీసుకున్నారు.

## నేడు 4వ కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**దువ్వూరు,నవంబర్ 16 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో కార్తీక మాసం నేడు 4వ సోమవారం సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.పూజ అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున మండలంలోని ప్రజలందరూ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా కోరారు.

## పాలకొల్లు శాఖా గ్రంధాలయంలో ఉత్సాహభరితంగా సాగిన క్విజ్ పోటీలు.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 16.** పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన క్విజ్ పోటీలలో 60 మంది విద్యార్థులు ఉత్సాహపరితంగా పాల్గొన్నారు. రాయకుదురు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు నిర్వహించగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ క్విజ్ మాస్టర్ గా వ్యవహరించారు. క్విజ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను గ్రంథాలయాధికారిణి వి శాంతకుమారి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య పాతూరి నాగభూషణం ఎస్సార్ రంగనాథ రంగనాథన్ ల జీవిత విశేషాలను గ్రంథాలయ వ్యవస్థకు వారు చేసిన కృషిని రచయిత విశ్రాంత ఉపాధ్యాయులు అయిన మాడభూషి కృష్ణ ప్రసాద్ వివరించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి జి సీతారాం సభ్యులు బైలా శ్రీధర్ కొప్పినీడి కళ్యాణ కుమార్ చందన లక్ష్మీనారాయణ కెవివి సత్యనారాయణ ఉపాధ్యాయులు సత్యవాణి భాస్కరావు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మూలాపేట బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రి నారాయణ.



**నవంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చిన మంత్రి. పనులు వేగంగా చేస్తున్న డీఎస్ఆర్ కంపెనీ సిబ్బందిని అభినందించిన మంత్రి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్సీసీ ,,నా పిల్లల సహకారంతో వీఆర్సీ ని అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించాము.సీఎస్ఆర్ ఫండ్స్ కింద కోటి ఇరవై లక్షల విలువ చేసే 4 బస్సులను యూనియన్ బ్యాంకు అందచేసింది.వీఆర్సీ స్ఫూర్తితో మూలాపేట స్కూల్ ని డీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత సుధాకర్ రెడ్డి దత్తత తీసుకొన్నారు. 40 వేల చదరపు అడుగుల్లో అద్భుతమైన నిర్మాణం చేస్తున్నారు. రెండు ఫ్లోర్ ల నిర్మాణం పూర్తయింది. నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తాము. అత్యాధునిక పరికరాలతో ప్లే గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి వీఆర్సీ ని మించిన వసతులతో ప్రారంభిస్తాము. సిటీ లోని 15 హైస్కూల్స్ ని దాతల సహకారంతో వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తాము. సిటీ లోని 15 వేల మంది పేద పిల్లలకి ఉచితంగా కార్పొరేట్ విద్య అందించాలన్నదే లక్ష్యం . ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు ,జిగ్మా కంపెనీ ,టీవీఎస్ కంపెనీ ,రెడ్డి లాబ్స్ ,ఏ ఎం ఆర్ కంపెనీ లు స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చారు . ముందుకొస్తున్న దాతలకు అభినందనలు. ఒక్క స్కూల్ కి హామీ ఇచ్చి 15 స్కూల్స్ ని అభివృద్ధి చేస్తున్నా, నారాయణ స్కూల్స్ కంటే మెరుగ్గా 15 హైస్కూల్స్ ని తీర్చి దిద్దుతా.

# రాజకీయ చైతన్యానికి మారుపేరు ములుముడి గ్రామం.

గత 3 ఎన్నికల్లో నాకు భారీ మెజారిటీని ఇచ్చింది ములుముడి గ్రామం.

మా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని నన్ను అక్కున చేర్చుకొని, గుండెల్లో పెట్టుకున్నారు ములుముడి గ్రామ ప్రజలు. ఆ విశ్వాసం నాకు ఎప్పుడూ ఉంటుంది.



**నవంబర్ 16 నెల్లూరుజిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో ములుముడి గ్రామంలో చంద్రన్న విద్యుత్ వెలుగులు కార్యక్రమాన్ని ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఎన్నికలవేళ మాత్రమే పార్టీ జెండాలు. ఎన్నికలు లేనివేళ అందరూ కుటుంబ సభ్యుల్లా కలసి ఉండండి. మీ సూచనలు సలహాలు ఏమైనా ఉన్నా నేరుగా నాకే తెలియజేయండి. పొట్టేపాళెం – ములుముడి బ్రిడ్జీలు ఈ ప్రాంతప్రజల చిరకాల కల. ములుముడి కలుజు మీద బ్రిడ్జి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా. నా శక్తిమేర గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువనేత నారా లోకేష్ గారు, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి గార్లు, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు నెల్లూరు రూరల్ అభివృద్ధికి అందరూ సహకరిస్తున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఛైర్మెన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మెన్ రాపూరు చంద్రశేఖర్, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, నెల్లూరు రూరల్ మండల ఎమ్మెల్యే కార్యాలయం ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, మండల కోఆప్షన్ సభ్యులు మీరా మొహిద్దిన్, ఎంపీటీసీ ఝాన్సీ, ఉప సర్పంచ్ మన్సూర్, దేగా బ్రహ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ కు వరి నారుమల్లను సిద్ధం చేస్తున్న రైతులు.



**శిరివెళ్ల నవంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** రబీ సీజన్ కు సంబంధించి వరి నారుమళ్ళను రైతులు సిద్ధం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో వేసిన వరి పంట సకాలంలో చేతికి రాక తుపాన్లు గాలుల వల్ల నేల వాలిన సంగతి విధితమే. ఇంతవరకు ప్రభుత్వం నుండి తుపానులు, వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయ సహకారాలు అందలేదని రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ సీజన్ లో పండించిన వరి కి కనీస గిట్టుబాటు ధర కూడా అందడం లేదని దిగుబడి కూడా తగ్గిపోయిందని అంటున్నారు. ఇవన్నీ మర్చిపోయిన రైతన్న రబీ సీజన్లో అయినా వరి పండిస్తే మంచి దిగుబడి, ధర రాకపోదా అనే ఆశతో సాగుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు రైతులను రబి సీజన్లో వేసే పంటలకు సకాలంలో ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తుందా లేక ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం పడిన పాట్లు పడాల్సి వస్తుందా అనే మీమాంసలో రైతులు ఉన్నట్లు తెలుస్తుంది. మరి ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు యూరియా పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది తెలియాల్సి ఉంది. రబీ సీజన్ ప్రారంభంలోనే సరైన చర్యలు తీసుకుంటే యూరియా కొరత ఏర్పడదని లేకుంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు తెలియజేస్తున్నారు.

## జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఈ రోజు గ్రంధాలయ ఉద్యమంలో విరివిగా పాల్గొని గ్రంధాలయ రంగానికి ఇతోధికంగా కృషి చేసిన మహనీయులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య





**నవంబర్ 16 నెల్లూరుజిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి:**గాడిచర్ల హరి సర్వోత్తామరావు, పాతూరి నాగభూషణం, గ్రంధాలయ శాస్త్ర రంగంలో కృషి సల్పిన మహనీయుడు శ్రీ రంగనాధన్ వంటి మహనీయులకు ముందుగా నివాళులు అర్పించి అనంతరం వారోత్సవాల సభను నిర్వహించుట జరిగింది. ఈ రోజు సభలో ముఖ్య వక్త రిటైర్డ్ తహసీలదార్ ప్రముఖ రచయిత శ్రీ పొట్లూరి సుబ్రహ్మణ్యం గారు భారతీయ ప్రసిద్ధ రచయితలు వారి రచనలగురించి మాట్లాడుతూ బెంగాలీ రచయిత శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ తన ఆనందమఠ్ పుస్తకం లో రచించిన వందేమాతరం గీతం మన తొలి జాతీయ గీతం గా దేశాన్నంతటిని ఒకే తాటిపైకి తెచ్చిందని అలాగే రవీంద్రుని జన మన గీతం మన జాతీయ గీతం గా గొప్పగా వెలుగొందుతుందని, శరత్ చంద్ర రచనలు బెంగాల్లో ఎంత ప్రాచుర్యం పొందయో తెలుగులోనూ అంతకు మించి ప్రచుర్యంపొంది శరత్ బాబు తెలుగు రచయిత అన్నంతగా వారి రచనలు అందరి ఇళ్లలోనూ గ్రంధాలయాళ్లోను చోటుచేసుకున్నట్లు వివరించారు, ఇంకా ఈ నాటి సభలో రిటైర్డ్ తహసీల్దార్ శ్రీ శ్రీనివాసులు, విశ్రాంత గ్రంధాలయంధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర రావు, తదితరులు ప్రశాంగించిన ఈ సాహితీ సభలో వక్తలందరికి పుస్తకాలు బహుకరించడం సభికులందరిని అల్లరించింది, ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, గ్రంధాలయ ఉద్యమం ప్రాముఖ్యత అలాగే వారోత్సవాల ఆవశ్యకత వివరించారు. ఎంతోమంది పాఠకులు పెద్దలు పాల్గొన్న ఈ నాటి సభ ఉపగ్రంధ పాలకురాలు శ్రీమతి ఎస్. సునీత వందనసమర్పణతో ముగిసింది.

## నెల్లూరు సండే మార్కెట్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు

**– సండే మార్కెట్ ను పరిశీలించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు**




**నవంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులను సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సండే మార్కెట్ ప్రాంతాన్ని మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. వీధి వీధి తిరిగి రోడ్ల స్థితిని, డ్రైన్ల పరిస్థితిని తనిఖీ చేసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణదారుల సమస్యలను ఆరా తీశారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ వర్షాలు వస్తే నెల్లూరు సండే మార్కెట్ ప్రాంతంలో నీళ్లు నిలబడుతున్నాయన్న సమస్య ఉందన్నారు. దీంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇక్కడ డ్రైన్స్ మూసుకు పోవటమే ప్రధాన కారణమని స్థానిక టీడీపీ నేతలు తన దృష్టికి తెచ్చారన్నారు. అందుకే పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం డ్రైన్లపై ఆక్రమణల వల్లే ఇబ్బందికర పరిస్థితి ఉందని గుర్తించామని చెప్పారు. ఉయ్యాల, రామిరెడ్డి, మల్లప్ప, గచ్చు కెనాల్స్ బ్రాంచ్ కాలువలను వెడల్పు చేయాలన్నారు. ఇందుకోసం కాలువలపై ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కాలవల వద్ద ఆక్రమణదారులు సహకరించాలని సూచించారు. ఆక్రమణదారుల్లో పేదలు ఉంటే ప్రత్యామ్నాయం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టమని మంత్రి భరోసా ఇచ్చారు. అలా ఆక్రమణదారులు సహకరించకుంటే రానున్న రోజుల్లో నెల్లూరు సిటీకి ముంపు ప్రమాదం తప్పదన్నారు. సమస్య శాశ్వతపరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సండే మార్కెట్ ప్రాంతంలో రోడ్డు ఎత్తును పెంచే పనులు సోమవారం నుంచే ప్రారంభిస్తామన్నారు. సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం వద్ద ఉన్న డ్రైన్ల మరమ్మత్తులు కూడా చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిలిపేసిందని మండిపడ్డారు. రూ.165 కోట్లతో తిరిగి వాటిని ప్రారంభించామన్నారు. నెల్లూరును దోమలరహిత నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ డ్యామ్ ను పూర్తి స్థాయిలో నింపి రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట



**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** బ్రహ్మంగారిమఠం నందలి తెలుగుగంగ డ్యామ్ నందు కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్. ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ కృషితో తెలుగుగంగ డ్యామ్ చరిత్రలో మొదటి సారిగా 17.2 టిఎంసి సామర్థ్యంతో నీటిని నింపటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు గంగ డ్యామ్ నందు చరిత్రలోనే మొదటిసారిగా పూర్తి స్థాయితో నింపటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దీనివలన రైతులకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉంది, పంట బాగా పండేందుకు తోడ్పడుతుందని తెలిపారు. అలాగే చుట్టుపక్కల మండలాలకు త్రాగునీటి సమస్య లేకుండా కొన్ని సంవత్సరాల వరకు నీరు అందుతుందని తెలిపారు. ఎమ్మెల్యే తెలుగు గంగ జలాలకు పూజలు నిర్వహించి, హారతి ఇవ్వటం జరిగింది.

## కోటి సంతకాలకు కాకాణి కుటుంబం మద్దతు"



**నవంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై. యస్. జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సర్వేపల్లి నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకొని, పొదలకూరు మండలం, విరువూరు గ్రామంలో ముగింపు సభ నేడు జరుగుతున్న సందర్భంగా, మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి కుటుంబసభ్యులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. గోవర్ధన్ రెడ్డి గారి మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ గారు, భార్య శ్రీమతి కాకాణి విజితమ్మ గారు, కుమార్తె శ్రీమతి సుచిత్ర, అల్లుడు డా??బద్వేలు అశ్వంత్ కృష్ణారెడ్డిగారు, సోదరీమణులు, సమీప బంధువులు శ్రీమతి మోహినమ్మ, దేవిరెడ్డి రాఘవరెడ్డి గారు, శ్రీమతి తనుజమ్మ, వాకాటి ద్వారాకానాధ్ రెడ్డి గారు, పెద్దిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి గారు, కాటంరెడ్డి ధనుష్, కాటంరెడ్డి ప్రతిమమ్మ, హెచ్.సుధావల్లి, పి.హరితా రెడ్డిగారు, పి.అభిజ్ఞ రెడ్డి, డి.స్వాతమ్మ, డి.సౌమ్యమ్మ, వేణుంబాక సుమంత్ రెడ్డి గారు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారికి అందజేయనున్న నిరసన పత్రాలపై సంతకాలు చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజితమ్మకు అందజేశారు.

## ఇన్ సర్విస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు కొరకు ఎమ్మెల్యే కి వినతి పత్రం




**నవంబర్ 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ను రద్దు చేయాలని కోరుతూ మైదుకూరు శాసన సభ్యులు గౌరవనీయులు పుట్టా సుధాకర్ యాదవ్ ని ఆయన స్వగృహంలో కలిసి మెమొరాండం సమర్పించిన ఎస్ టి యు కడప జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య మరియు సంఘం జిల్లా నాయకులు. ఈ సందర్బంగా మైదుకూరు ఎమ్మెల్యే వారి సమస్యలు విని, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వటం జరిగింది.

## కాపు భవన్ కి మరో కోటి ప్రకటించిన మంత్రి నారాయణ



**నవంబర్ 16 నెల్లూరుజిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి:** అసంపూర్తిగా ఉన్న కాపు భవనాన్ని పూర్తి చేస్తానని మంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు.. దాని అభివృద్ధికి తన పిల్లలు కోటి రూపాయలు ఇస్తారని ఆయన ప్రకటించారు. దాంతో పాటు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మరో కోటి రూపాయలు ఇప్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆ చెక్కును జిల్లా కలెక్టర్కు అందజేస్తానని వివరించారు. కాపు భవన్ లో జరిగిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో సతీమణి రమాదేవితో కలిసి ఆయన పాల్గొన్నారు. మంత్రి దంపతులకు కాప్స్ రాక్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కాపు భవన్ లో ఏర్పాటు చేసిన శివలింగాన్ని దర్శించిన మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 2014లోనే కాపు భవన్ కు మూడున్నర ఎకరాల స్థల సేకరణ చేసి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేశామన్నారు. అప్పట్లోనే తన కుటుంబం తరఫున కాపు భవనానికి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం కాపు భవన్ బీసీ భవనాలు నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం కాపు భవన చూస్తే బాదేస్తుందని నారాయణ వ్యాఖ్యానించారు. కాపు భవన్ మరమతులకు 60 లక్షలు అవుతుందని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాపు భవన్ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బలిజ కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# సిపిఎం పోరుబాట నవంబర్ 18,19న జీపు జాత 20 న పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి

సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి హంద్రీనీవా ద్వారా మండలంలోని 13 చెరువులకు నీళ్లు నింపాలి స్థానిక సమస్యలను పరిష్కరించాలి తుగ్గల మండల కేంద్రంలోని తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం శ్రీరాములు కరపత్రాలు పంచారు, ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలం అభివృద్ధి పట్ల అటు పాలకులకు గానీ ఇటు అధికారులకు గానీ పట్టడం లేదు, వట్టికరువు, పచ్చి కరువుతో తుగ్గలి మండల ప్రజలు నిరంతరం ఇబ్బందులు పడుతున్నారు, మండలాన్ని మాత్రం కరువు మండలంగా ప్రకటించకుండా ఎగతాళి చేస్తున్నారు మండలంలో 53 గ్రామాలు ఉంటే అందులో 14 గ్రామాలు గిరిజనులు నివసించే తండాలు గ్రామాలుగా ఉన్నాయి పంటలు లేక వ్యవసాయ కూలీలకు పనులు లేక అక్టోబర్ మొదటివారం నుండే వలస బాట పట్టిన పరిస్థితి నెలకొంది, ఉపాధి పనులను పకడ్బందీగా నిర్వహించి వలసలు ఆపాలని సిపిఎం శ్రీరాములు అన్నారు మరియు ఏ మండలానికి లేనివిధంగా మండలంలో 13 చెరువులు ఉన్న వర్షం పై ఆధారపడి నీళ్లు నిలుపుకోవాల్సిన పరిస్థితి ఉంది, కొన్ని చెరువులకు పైపులైన్లు వేసి పూర్తిగా నింపకుండా ట్రైల్ తో సరిపుచ్చారు తుగ్గలి మండలంలోని 13 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీళ్లను నింపి పంట కాలువలను తవ్వి రైతులకు సాగనీరు అందించాలని సిపిఎం కోరుతుంది, రాంపల్లి చెరువును మినీ రిజర్వాయర్ గా ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల 15 గ్రామాలకు నీటి సమస్య తీరవచ్చు గిరిగెట్లా అమ్మినే బాధ మధ్యలో సాగునీటి కుంట కోసం 110 ఎకరాల భూమిని తీసి ఉంచి ఏళ్లు గడుస్తున్నాయి ఇప్పటికీ ఎలాంటి నిర్మాణం లేదు, మదనంతపురం డ్యాం లాగా గిరి గట్ల డ్యాం నిర్మించాలి, మారెళ్ళ గ్రామంలో 70 ఏళ్ల క్రితం వేసిన పైప్ లైన్ ద్వారా నీళ్లు ఇవ్వడంతో శిలుముతో కూడిన నీళ్లు వచ్చి ప్రజల అనారోగ్యం పాలవుతున్నారు పైపులైను మార్చాలి పేరుకే మండల కేంద్రం తప్ప మండలంలోని విద్యార్థులు హై స్కూల్ విద్యా అనంతరం చదివేందుకు బయట ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. మండల కేంద్రంలో వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి ప్రభుత్వ వైద్యశాలను 30 పడకల అభివృద్ధికి చేసి తగినంత మంది వైద్యులను ఔషధాలను ఏర్పాటు చేయాలి మండలంలో నిర్మితమవుతున్న జియో మైసూర్ బంగారుగనుల పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి కల్పించి పత్తికొండ నుండి గుత్తికి వెళ్లే ప్రధాన రహదారిలో ప్రతి గ్రామం వద్ద ఏర్పడిన లోతైన గుంతలను పూడ్చాలి గ్రామంలో కాంక్రీట్ రోడ్లు వేసి ప్రమాదాలను నివారించాలి. మారెల్లా లింగనేని దొడ్డి మధ్య ఉన్న రోడ్డును పూర్తి చేయాలి అని డిమాండ్లతో తుగ్గలి మండలంలోని నవంబర్ 18 19న నిర్వహించే జీపు జాతను జయప్రదం చేసి నవంబర్ 20న పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం ముందు మన సమస్యలను ఎలుగెత్తి చాటి పరిష్కరించుకునేందుకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని సిపిఎం శ్రీరాములు పిలుపునిచ్చాడు,

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- : ఈనెల 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, నవంబర్ 16 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)** – మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. – అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :**

– లిఈనెల 17వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు



# బాపట్లలో అంగరంగ వైభవంగా కాపు వనసమారాధన

**బాపట్ల నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం సూర్యలంక ఫారెస్ట్ జీడిమామిడి తోటలో మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ సమక్షంలో నిర్వహించిన కాపు వనసమారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు కాపు జాతిని ఉద్దేశించి స్ఫూర్తిదాయక సందేశం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర మాట్లాడుతూ,అన్నం సతీష్ ప్రభాకర్ చొరవతో దాతల సహకారంతో అక్షరాల రూ.23 లక్షలు ప్రతిభాపురస్కారాల రూపంలో కాపు విద్యార్థులకు అందించడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యా పురస్కారాలతో పాటు పేద, వితంతు మహిళలకు కుట్టు మిషన్లు మరియు జీవనోపాధి పరికరాలు అందించడం ఒక సాంప్రదాయక సేవా చరిత్రగా నిలుస్తుందని తెలిపారు. కాపు సామాజిక వర్గాలు అన్ని రంగాలలో బలోపేతం కావాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తాంద్ర సాంబశివరావును మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, కాపు సేవా సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. బాపట్ల కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు సేవలను కూడా సతీష్ ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతంను కూడా ఘనంగా సన్మానించారు. అనంతరం సతీష్ ప్రభాకర్ చేతుల మీదుగా కాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, వివిధ రంగాలలో రాణించిన కాపు వర్గాల ఉద్యోగులకు సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నం సతీష్ ప్రభాకర్‌కు ఘన సన్మానం ఏర్పాటు చేసి మూమెంటో అందించారు. అనంతరం జరిగిన అన్నదానంలో వేలాది మంది కాపు కుటుంబీకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పర్వతరెడ్డి భాస్కరరావు, ఇక్కుర్తి శ్రీనివాసరావు, వేజెండ్ల శ్రీనివాసరావు, రాఘవరావు, వెంకటరావు, కోటికలపూడి సురేష్, భీమా వెంకట కోటేశ్వరరావు, శీలం శ్రీనివాసరావు, పాలెం సుబ్బారావు, అలపర్తి శ్రీనివాసరావు, ఇనపగోళ్ళ రంగారావు, ఇమ్మడిశెట్టి లక్ష్మణరావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, గుండ్రెడ్డి సత్యనారాయణ, అడ్వకేట్ సత్యప్రసాద్, సుంకర శేషగిరిరావు, గోపాలం రఘుపతిరావు, బాబ్జీ, చలికొండ వెంకట కృష్ణారావు, రుక్మదరరావు మొదలైన వారు పాల్గొన్నారు.



# సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పండిట్ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి

నోబెల్ టీచర్ అసోసియేషన్






**రాయచోటి నవంబర్ 16 ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ (భాష పండిట్) పోస్టులను భర్తీ చేయడానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు అమలు చేయాలని నోబెల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు.ఆదివారం రాయచోటిలో జరిగిన రాయచోటి డివిజన్ నోబెల్ టీచర్ అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్‌లో బదిలీ పొంది ఇంకా రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. టెట్‌పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఫిర్యాదు దాఖలు చేయడాన్ని అభినందిస్తూ, కేంద్రంతో చర్చలు జరిపి ఉపాధ్యాయులకు అనుకూల నిర్ణయం తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు రెడ్డి రమేష్ మాట్లాడుతూ మండల స్థాయి కమిటీల బలోపేతం కోసం సభ్యత్వ నమోదు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గెజిటెడ్ స్థాయి పదోన్నతులకు స్టేటస్కో లేకపోవడంతో ప్రధానో పాధ్యాయులను డైట్ సీనియర్ లెక్చరర్లుగా, స్కూల్ అసిస్టెంట్లను లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.తర్వాత వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు.

## గోల్డెన్ సాండ్స్ వద్ద గవర్నర్‌కి ఎస్పీ ఉమామహేశ్వర్ స్వాగతం



**బాపట్ల నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఒక రోజు పర్యటనలో ఉన్న రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పాండురంగపురంలోని గోల్డెన్ సాండ్స్ రిసార్ట్‌కు చేరుకోగానే జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్వాగతం తెలిపారు.ఎస్పీ పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా ఆతిథ్యం పలికారు.తదుపరి గవర్నర్ పర్యటనలో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్ల సమీక్షా అంశాలపై అధికారులు చర్చించినట్లు సమాచారం.

## దేవస్థాన సమస్యలను రాజకీయం చేయడం సరికాదు



**విడవలూరు నవంబర్ 16 ప్రజా జ్యోతి** దేవస్థానం సమస్యను రాజకీయం చేయడం సరి కాదనిమండలం లోని రామతీర్థం గ్రామంలో వెలసినటువంటి శ్రీ కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు చైర్మన్ అత్తిరాల సురేష్ పాలకమండలి సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం రోజు రాత్రి 7 గంటల సమయంలో ఓ వ్యక్తి పూర్తిగా మద్యం సేవించి గుడి ప్రాంగణంలో మహిళలు ఉన్నారని కూడా లేకుండా నగ్నంగా ప్రవర్తిస్తున్నాడాన్ని గుర్తించిన పాలకమండలి సభ్యులు అతని ప్రశ్నించడం జరిగిందని అన్నారు. దీంతో ఆ వ్యక్తి గుడి ప్రాంగణం అని కూడా చూడకుండా నోటికి వచ్చినట్టు తప్పుడు పదజాలంతో మాట్లాడడం జరిగిందని అన్నారు. దీనిని ఖండించినందుకు చైర్మన్ మరియు వాచ్ మెన్ పై దాడి చేయడంతో అతనికి భక్తులు దేహశుద్ధి చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే చైర్మన్ సురేష్ పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భాన్ని నేడు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దేవస్థానంలో జరిగిన సంఘటనని రాజకీయాన్ని చేస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఎవరైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని వారు వాపోయారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ప్యాడిసన్ పేటలో యుహెసి స్లాబ్ పనులు పరిశీలించిన కమిషనర్



**బాపట్ల నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 11వ వార్డు ప్యాడిసన్ పేట లే-అవుట్‌లో నిర్మాణం జరుగుతున్న పట్టణ ఆరోగ్య కేంద్రం (యుహెసి) స్లాబు పనులను మునిసిపల్ కమిషనర్ జి. రఘునాధ రెడ్డి ఆదివారం స్వయంగా పరిశీలించారు. నిర్మాణ స్థలంలో స్లాబ్ వర్క్ నాణ్యత, నిర్మాణ శైలి, ఉపయోగిస్తున్న మెటీరియల్, సేఫ్టీ ప్రమాణాలను ఆయన విపులంగా తనిఖీ చేశారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు ప్రభుత్వం నిధులతో చేపడుతున్న ఈ ఆరోగ్య కేంద్రం పనుల్లో నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. సిమెంట్‌స్టీల్ నిష్పత్తులు, కాంక్రీటు మిక్సింగ్ ప్రమాణాలు, సెంటరింగ్ భద్రతపై ప్రత్యేకంగా అధికారులను దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు రోజువారీ వైద్య సేవలు, తల్లిశిశు ఆరోగ్య సేవలు, అత్యవసర చికిత్స, అవసరమైన ఔషధాల లభ్యత వంటి ఆరోగ్య సదుపాయాలు మరింత సులభతరంగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఈ తనిఖీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్.యస్.ఆర్. కృష్ణా రెడ్డి, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రినాథ త్రివటి ధర్మ క్షేత్రం వద్ద భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం తండ్యాం సమీపంలో స్వయంభూగా వెలసిన మర్రి వృక్షాలు కొలువుదీరిన త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం వద్ద కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు ,లక్ష దీపారాధన నిర్వహించారు. జ్యోతిస్వామి ఆధ్వర్యంలో అర్చకులు సంతోష్ శర్మ వేద మంత్రాలతో భక్తులు బ్రహ్మ , విష్ణు , మహేశ్వరులకు మేళాలు సమర్పించారు. అనంతరం బాణం గ్రామస్తులచే భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దల్లవలస ఉపాధ్యాయులు వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం ఆలయ కమిటీ సభ్యులు పెద్దింటి రవిబాబు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, అధికారులు కట్టుబడి పనిచేయాలి




మంత్రి మండిపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి నవంబర్ 16 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారిని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్చమ్మలతో మంత్రి గారిని ఘనంగా సన్మానించారు.

# రాజ్ పుత్ లకు శ్రీశైలంలో వసతి గృహం ఏర్పాటు చేయాలి





కర్నూలు నగరంలో మహారాజ్ విగ్రహం నిర్మాణానికి అనుమతి మంత్రి టీజీ భరత్ కు విన్నవించిన బి రాఘవేంద్ర సింగ్

**కర్నూలు నవంబరు 16 స్టాఫ్ రిపోర్టర్ ( ప్రజాజ్యోతి న్యూస్ )** కర్నూల్ రాజ్ పుత్ బొందిలి యువజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్సవం ఆదివారం కర్నూల్ నగరంలోని యునైటెడ్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించామని ఆ సంఘం అధ్యక్షులు బి.రాఘవేంద్ర సింగ్ తెలిపారు. కార్తీక్ వనభోజనం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ హాజరు కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజ్ పుత్ బొందిలి యువజన సంఘం నాయకులు మంత్రి టీజీ భరత్ ను శ్రీశైలంలో వసతి గృహం కల్పించాలని మరియు కర్నూలు నగరంలో మహారాజ్ విగ్రహం నిర్మాణం కొరకు తోడ్పాటు అందించగలరని విన్నవించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని రాజ్ పుత్ బొందిలి యువజన సంఘం నాయకులకు మంత్రి టీజీ భరత్ హామీ ఇచ్చారని వారు తెలిపారు. కర్నూలు లో రాజ్ పుత్ బొందిలి సంబంధించి 2వేల కుటుంబాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రాజ్ పుత్ బొందిలి నీ అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించాలని యువజన సంఘం అధ్యక్షులు బి రాఘవేంద్ర సింగ్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ రఘునాథ్ సింగ్, ట్రెజరర్ బి భవానీ సింగ్, సత్యనారాయణ సింగ్,సాయి కిరణ్ సింగ్,సాయి చరణ్ సింగ్, మహేశ్వర సింగ్,నారాయణ సింగ్, అభిమన్య సింగ్, నరహరి సింగ్, మహేశ్ సింగ్, సుభాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక మహా సమ్మేళనంలో పాల్గొన్న జిల్లా డీఎస్పీ వివేకానంద

– ఏర్పాట్లను పరిశీలించి పర్యవేక్షించిన డీఎస్పీ




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం కృష్ణాపురం (గారపేట) గ్రామంలో ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు,ఆనంద ఆశ్రమ వ్యవస్థాపకులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ధార్మిక మహా సమ్మేళనం కార్యక్రమం లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా డీఎస్పీ వివేకానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం ఉమారామలింగ స్పటికలింగేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అనుక్షణం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. డీఎస్పీ తో పాటు ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ, పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు నెలలుగా జీతాలు నిల్.. పూట గడిచేది ఎట్లా?.. సీఆర్టీల ఆవేదన

**నార్నూర్ :** సమగ్ర గిరిజన సంక్షేమ శాఖ (ఐటీడీఏ) పరిధిలోని ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీల (కాంట్రాక్ట్ రెగ్యులర్ టీచర్స్) కు సకాలంలో వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు నెలలుగా వేతనాలు అందక పస్తులుంటున్నామని ఆందోళనకు గురవుతున్నారు. కుటుంబ పోషణ బారమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ అధికారులు స్పందించి వేతనాలు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. ఐటీడీఏ పరిధిలోని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 130 గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉన్నాయి. అందులో 1,228 మంది సీఆర్టీలుగా పనిచేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 489, కుమ్రం భీం (అసిఫాబాద్) జిల్లాలో436, నిర్మల్ జిల్లాలో 165, మంచిర్యాల జిల్లాలో 138 మంది సీఆర్టీలు ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై ఏడు నెలలు కాగా రెండు నెలల వేతనం మాత్రమే మంజూరు చేశారని సీఆర్టీలు ఆరోపించారు. మరో ఐదు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. దీంతో సీఆర్టీలకు ఆర్థికంగా ఇబ్బంది తప్పడం లేదని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న తమకు కనీసం వేతనాలు విడుదల చేయడంలో జాప్యం చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఇచ్చే అరకొర వేతనమే సకాలంలో అందించడం లేదని ఆరోపించారు. నిత్యం ద్విచక్ర వాహనాలపై కొందరు, బస్సులు, ఆటోల్లో మరికొందరు, స్థానికంగా కొందరు ఉంటూ రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పని చేస్తున్నారు. నెల నెల వేతనాలు రాక కనీసం ఇంటి అద్దె, కిరాణా సామాగ్రి, నిత్యవసర సరుకులు కొనుగోలు కోసం అప్పులు చేయాల్సి వస్తుందని సీఆర్టీలు వాపోయారు. తమకు అప్పులు కూడా ఇవ్వని దుస్థితి నెలకొందని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జూబ్లీహిల్స్ ఫలితంతో కాంగ్రెస్‌లో నయా జోష్

**జూబ్లీహిల్స్ ఫలితంతో మంత్రి పొన్నం కు ప్రమోషన్ !**

**పార్టీ బాధ్యతలు అప్పగిస్తారని గుసగుసలు**

**కాంగ్రెస్ నేతల తలరాతలు మార్చనున్న జూబ్లీహిల్స్ ఫలితం**

జూబ్లీహిల్స్ ఫలితం కాంగ్రెస్ నేతల తలరాతలు మార్చనుందా... కాంగ్రెస్ గెలుపు పలు సమస్యలకు పరిష్కారం చూపనుందా.... ఉప ఎన్నికలో కర్త కర్మ క్రియగా వ్యవహరించిన వారికి ప్రమోషన్లు లభించనున్నాయా... అంటే ఔననే సమాధానం వస్తుంది. హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ రథసారథి మహేష్ గౌడ్ కు ప్రమోషన్ లభిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీలో, ప్రభుత్వంలో సమూల మార్పులకు నాంది కాబోతుందనే ప్రచారం జరుగుతుంది. ఒక్క ఫలితంతో సమస్యలన్నిం టికి పరిష్కారం దొరకనుందా... నాడు వైఎస్సార్ ఎమ్మెస్సార్ జోడి మాదిరిగా నేడు రేవంత్ పొన్నం జోడి కుదిరేనా? రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్ లో నయా జోష్ నింపింది. పార్టీ శ్రేణులను సంబరాల్లో ముంచెత్తింది. జూబ్లీహిల్స్ ఓటర్లు చెయ్యెత్తి జై కొట్టడం బాగానే ఉన్నా కాంగ్రెస్ లో ఉప ఎన్నిక ఫలితం పార్టీలో సమూల మార్పులకు నాంది పలకబోతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ లో సెంటర్ అట్రాక్షన్ గా నిలిచిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రమోషన్ లభిస్తుందనే ప్రచారం జరుగుతుంది. మంత్రి పదవి నుంచి తప్పించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రథసారథిగా నియమించనున్నారనే టాక్ మొదలైంది. ఉప ఎన్నికలో అన్నితామై వ్యవహరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రమోషన్ లభిస్తుందనే ప్రచారం సాగుతుంది.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం పిల్లల వలస గ్రామంలో శ్రీకాకుళం శశిధర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో స్థానిక సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బీపీ , షుగర్ , ఈ.సి.జీ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ అన్నెపు శశిధర్ ( ఎం.డి ) , డాక్టర్ చిన్నం నాయుడు ( ఎం.బి.వి.ఎస్) వైద్య సేవలను అందజేసి రోగులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ప్రవల్లిక ,పప్పల రమణ మూర్తి ( పి.ఆర్. ఓ) , జి సురేష్ , కె సౌమ్య ,కె సౌజన్య , లక్ష్మీ,పిల్లలవలస ఆశావర్కర్ బి మాలతి తడియాత్రులు పాల్గొన్నారు.


## బాపట్ల రిసెప్షన్‌కు గవర్నర్ హాజరు



**బాపట్ల నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో నూతన వధూవరులైన రాకేష్ వర్మ, రూప నాగదేవికలను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అనంతరం రాత్రి విజయవాడకు బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ గవర్నర్ కి ఘనంగా వీడ్కోలు పలికారు. రిసెప్షన్ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొని వధూవరులకు ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమం నిండుగా శుభాకాంక్షలతో, ఆతిథ్యసత్కారంతో జరిగిందని అధికారులు తెలిపారు.

## సమాజాభివృద్ధికి శెట్టిబలిజ కులస్తులు కృషి చేయాలి


ఎమ్మెల్యే పితాని తనయుడు వెంకట్



**పోడూరు,నవంబర్ 16,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఇతర కులాలను గౌరవిస్తూ సమాజాభివృద్ధికి శెట్టిబలిజ కులస్తులు కృషి చేయాలని ఆచం ట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్మలూరులో జరిగిన శెట్టిబలిజ వన సమారాధన కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడుతూ కులాల ఐక్యతకు వన సమారాధనలు ఎంతగానో దోహదపడు తున్నాయన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాసు, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇనిచార్జ్ గుడాల గోపీ పాల్గొని శెట్టిబలిజ కులపెద్దలను సన్మానించారు. ఈకార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం ఆధ్యక్షుడు బొంతు ఆదినారాయణ, సొసైటీ మాజీచైర్మెన్ దొంగ సూర్యప్రసాదు, సొసైటీ డైరెక్టర్ పితాని సూర్యనారాయణ, మాజీసర్పంచ్ కుక్కల దుర్గారావు, మండల సమైఖ్య అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంపై టీడీపీ దాడి అప్రజాస్వామ్యం:

వైఎస్ఆర్ సిపి స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి




**రాయచోటి నవంబర్ 16 ప్రజా జ్యోతి** హిందూపురం వైయస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు, నాయకులు దాడి చేసిన ఘటనపై మజ్జిగ పాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ దాడిని టీడీపీ పిరికిపంద చర్యగా అభివర్ణించిన ఆయన, “టీడీపీ గూండాలు చేసిన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం” అని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడి తర్వాత పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన మా వైసీపీ నేతలను పోలీసులు అడ్డుకోవడాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. పోలీసుల అడ్డుకోవడం టీడీపీ కక్షసాధింపుకు నిదర్శనం అని మండిపడ్డారు.

## ఉమా మహేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజలు




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గేదెలవాని పేట మెటెక్కివలస జంక్షన్ లో వెలసియున్న శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో కార్తీకమాస శోభ నెలకొంది. కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు ,శివ స్వామి మాలధారణ గురుస్వామి బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి వేద మంత్రాలతో అభిషేకాలు , ప్రత్యేక పూజలు,బిల్వార్చన నిర్వహించారు. అనంతరం ఊసరవారి పేట గ్రామానికి చెందిన అల్లంశెట్టి అచ్యుత రావు దంపతులచే నిత్య ఆకాశ దీపాన్ని వెలిగించారు. అనంతరం భవానీలకు , వెంకటేశ్వర స్వాములకు ,అయ్యప్ప స్వాములకు సుమారు 80 మంది వరకు అల్పాహారం ఏర్పాటు చేశారు.




# శివ రీ రిలీజ్..
# రెండు రోజుల్లోనే ఆల్‌టైమ్ వసూళ్లు!

నాగార్జున- ఆర్జీవీ కాంబోలో వచ్చిన కల్ట్ మూవీ శివ. తెలుగు సినీ ఇండస్ట్రీ గతిని మార్చేసిన ఈ చిత్రమిది. 1989లో థియేటర్లలో రిలీజైన ఈ మూవీతోనే రాం గోపాల్ వర్మ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ కల్ట్ మూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సినిమాను రీ రిలీజ్ చేశారు. ఈ మూవీని తాజాగా 4కె వర్షన్‌లో రీ రిలీజ్ చేశారు మేకర్స్. ఈనెల 14న వచ్చిన ఈ చిత్రం కోసం నాగ్ ఫ్యాన్స్ ఒక్కసారిగా థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో తొలిరోజే ఈ చిత్రం ఏకంగా రూ.2.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. సరికొత్త 4కె వర్షన్‌లో రిలీజైన ఈ మూవీ రెండు రోజుల్లోనే రూ.3.95 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఈ విషయాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. అప్పట్లోనే రూ.4 కోట్లు రాబట్టిన శివ.. రీ రిలీజ్‌లోనూ సత్తా చాటడం చూస్తుంటే ఈ సినిమా క్రేజ్ ఏంటో అర్థమవుతోంది. మరి ఈ వీకెండ్ అయ్యేసరికి 'శివ' ఇంకెన్ని కోట్లు కలెక్షన్ సాధిస్తుందో వేచి చూడాల్సిందే.



# నందమూరి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్..
# 3డీ ఫార్మాట్‌లో 'అఖండ 2'

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'అఖండ 2' ఈ మూవీ గురించి చిత్ర బృందం సినీ అభిమానులకు ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. తాజాగా నిర్వహించిన 'అఖండ 2' బిగ్ రివీల్ ప్రెస్‌మీట్‌లో చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ ఈ సీక్వెల్‌ను సాధారణ 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతిని పంచే సినిమాల్లో 'అఖండ 2' ఒకటిగా నిలవనుంది. 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమాను చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది అని టీమ్ ధీమా వ్యక్తం చేసింది. బోయపాటి మార్క్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు 3డీలో మరింత అద్భుతంగా ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, గతంలో సంచలనం సృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తోంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మరోసారి థియేటర్స్‌లో 'ఆవారా'


ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతోంది. స్టార్ హీరోల సినిమాలతోపాటు చిన్న హీరోల మూవీస్ కూడా థియేటర్లలో రీరిలీజ్ అవుతూ ఎంతో పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటున్నాయి. కొన్ని చిత్రాలు రిలీజ్ సమయంలో కంటే రీరిలీజ్‌లో మరింత ఎక్కువ వసూళ్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇలా రీరిలీజ్ సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా సిని లవర్స్‌కు ఇప్పుడు మరో గుడ్ న్యూస్ అందింది. మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీరిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. కార్తీ, తమన్నా జంటగా నటించిన ఈ చిత్రానికి ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు. 2010లో విడుదలైన 'ఆవారా' మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచి, యూత్‌ను కట్టిపడేసిన సాంగ్స్‌తో ఇప్పటికీ గుర్తుండిపోతోంది. ఈ పాటలు ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా రికార్డులు సృష్టించిన 'ఆవారా' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ది ఎవర్ రిఫ్రెషింగ్ లవ్ స్టోరీ ఆవారా... నవంబర్ 22న తిరిగి థియేటర్లలో! మ్యూజికల్ హిట్‌ను మరోసారి ఎంజాయ్ చేయండి' అంటూ విడుదల చేసిన పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# నాకు పర్సనల్ ఫోన్ నంబర్ లేదు

తెలంగాణలోని వనపర్తి సంస్థానికి చెందిన అదితీ రావు హైదరీ ప్రస్తుతం హీరోయిన్‌గా తెలుగు, తమిళ, హిందీ సినిమాలు చేస్తోంది. హీరో సిద్దార్థ్‌ని పెళ్లి చేసుకుని ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. అయితే ఈమె పేరు చెప్పి ఓ వ్యక్తి.. పలువురు ఫొటోగ్రాఫర్స్‌ని మోసం చేస్తున్నాడు. ఇది అదితీ దృష్టికి వచ్చేసరికి స్వయంగా దీని గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి హెచ్చరించింది. 'వాట్సాప్‌లో నా పేరుతో ఎవరో ఓ వ్యక్తి.. ఫొటోషూట్స్ కోసం పలువురు ఫొటోగ్రాఫర్స్‌కి మెసేజులు చేస్తున్నాడు. కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. అయితే అది నేను కాదు. ఇలా నేను మెసేజ్ చేయను. చెప్పాలంటే నాకు వ్యక్తిగత ఫోన్ నంబర్ ఏం లేదు. నా టీమ్ ద్వారా నేను సంప్రదిస్తాను. కాబట్టి ఆ నంబర్ నుంచి మెసేజులు ఏమైనా వస్తే స్పందించొద్దు' అని అదితీ రావ్ హైదరీ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. సదరు మోసగాడి నంబర్ కూడా వెల్లడించింది. 2006 నుంచి అదితీ సినిమాలు చేస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, మరాఠీ, హిందీ భాషల్లో నటించింది. టాలీవుడ్‌లో 'సమ్మోహనం' ఈమెకు తొలి మూవీ. తర్వాత అంతరిక్షం, వీ, మహాసముద్రం చిత్రాల్లో నటించింది. 'సమ్మోహనం'తో హిట్ కొట్టినప్పటికీ మిగిలనవన్నీ ఫెయిల్ అయ్యాయి. 'మహాసముద్రం'లో నటిస్తున్న టైంలో హీరో సిద్ధార్థ్‌తో అదితీ ప్రేమలో పడింది. తర్వాత మూడేళ్ల పాటు ప్రేమించుకుని 2024లో వీళ్లిద్దరూ ఒక్కటయ్యారు.




# కొరగజ్జ మరో కాంతార కానుందా..?
# ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్

గ్రామీణ సంస్కృతి, ఆచారాల నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన కాంతార బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో హిట్‌గా నిలిచిందో తెలిసిందే. కన్నడ నాట నుంచి పలు భాషల్లో విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మళ్లీ అలాంటి టచ్ ఇస్తూ శాండల్‌వుడ్ నుంచి మరో సినిమా రాబోతుంది. అదే 'కొరగజ్జ' కన్నడ, మలయాళం, హిందీ, తెలుగు, తమిళ్, తులు భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కబీర్ బేడీ కింగ్ ఆఫ్ ఉడయవరగా కనిపించబోతుండగా.. భవ్య, శృతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. కాంతార సినిమాను గుర్తు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లీడ్ క్యారెక్టర్ కొరగజ్జ థీమ్‌ను ప్రతిబింబించేలా సరికొత్త గెటప్‌లో కనిపిస్తూ.. కొరగజ్జ మరో కాంతార కాబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి గోపీసుందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీలోని అన్ని పాటలను డైరెక్టర్ కమ్ రైటర్ సుధీర్ అత్తావర్ రాయడం విశేషం. కర్ణాటక తులునాడులో పూజింపబడే దైవం 'కొరగజ్జ' కథతో ఈ సినిమా రాబోతుంది. సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ సాఫల్య నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా కర్ణాటకలోని మంగళూరులో ఆడియో లాంచ్ చేశారని తెలిసిందే. 'కాంతార' తరహాలో గ్రామీణ సంస్కృతి, ఆచారాలు కలబోసిన దైవగాథ ఇదని, ప్రేక్షకుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేలా ఉంటుందని డైరెక్టర్ సుధీర్ అత్తావర్ క్లారిటీ కూడా ఇచ్చాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com